

# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

ఏపీకి పోలవరం జీవనాడి. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి ఓ వరం. పోలవరానికి జగనే శని. అహంకారంతో ప్రాజెక్టును నాశనం చేశారు. శని పోతే తప్ప పోలవరం కల సాకారం కాదు. పోలవరం పూర్తైతే ఏపీలోని అన్ని ప్రాజెక్టులకు నీళ్లివ్వొచ్చు, లక్షల ఎకరాల్లో పంటలకు, పరిశ్రమల అవసరాలకు నీటి సౌకర్యం కల్పించవచ్చు, విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

యువగళం జైత్రయాత్ర

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2216.1 కి.మీ.**

28-7-2023 నడిచిన దూరం: **19 కి.మీ.**

# రాష్ట్ర జీవనాడి పోలవరానికి జగనే శని

- రివర్స్ టెండరింగ్‌తో రాష్ట్రాన్నే రివర్స్ చేశారు
- డయాఫ్రం వాల్ కొట్టుకుపోవడానికి ఆయన మూర్ఖపు నిర్ణయాలే కారణం
- రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను అన్ని వ్యవస్థలు తప్పుపట్టాయి
- పోలవరం విధ్వంసంపై మా ప్రశ్నలకు ఎదురుదాడి కాదు... సమాధానం చెప్పాలి
- మా హయాంలో రూ.11, 537 కోట్లు ఖర్చు చేస్తే... జగన్ రూ.4611 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు
- నాడు పరిహారంపై ప్రగల్భాలు పలికిన జగన్.. నేడు ముంపు బాధితులను ముంచేశారు
- ప్రాజెక్టుకు జగన్ చేసిన నష్టాన్ని ఎండగట్టిన చంద్రబాబు




అమరావతి: రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలు, రివర్స్ పోకడల కారణంగా జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ సర్వనాశనం అయిందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అవేదన వ్యక్తంచేశారు. పోలవరం ప్రాజెక్టుకు జగనే శని అని ఆయన ఆరోపించారు. రివర్స్‌టెండర్లు అంటూ ప్రాజెక్టును, రాష్ట్రాన్ని రివర్స్ చేశారని మండిపడ్డారు. డయాఫ్రం వాల్ కొట్టుకు పోవడానికి జగన్ మూర్ఖపు నిర్ణయాలే కారణమని...రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను అన్ని వ్యవస్థలు తప్పు పట్టాయని ఆధారాలతో సహా వివరించారు. పోలవరం విధ్వంసంపై మా ప్రశ్నలకు ఎదురుదాడి చేయడం కాదు..సమాధానం చెప్పాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీడీపీ హయాంలో పోలవరం ప్రాజెక్టుపై రూ.11,537కోట్లు ఖర్చు చేస్తే... వైసీపీ రూ.4611 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని తెలిపారు. ప్రతిపక్ష నేతగా పోలవరం ముంపు బాధితులకు పరిహారం పైప్రగల్భాలు పలికిన జగన్..నేడు ముంపు బాధితులను ముంచేశారని మండిపడ్డారు.

పోలవరం ప్రాజెక్టు విషయంలో నాటి నుంచి నేటి వరకు జరిగిన సంఘటనలను, పురోగతిని వివరిస్తూ మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 2020కే పూర్తి కావాల్సిన ప్రాజెక్టు ఎందుకు అలస్యం అవుతోందని జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సాంకేతికంగా జరిగిన తప్పులకు కారకులు ఎవరన్నారు. ప్రాజెక్ట్ విషయంలో జగన్ ప్రభుత్వం వరుసగా తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాలను వివరించారు. రాష్ట్రప్రజల తరతరాల ఆకాంక్ష పోలవరం. బ్రిటీష్ పాలకులు 1941లోనే పోలవరం నిర్మాణంపై ఆలోచన చేశారు. ఎక్కువ ఖర్చు అవుతుందని కొన్ని కారణాలతో విరమించుకున్నారు.

- మిగతా 3వ పేజీలో...

పోలవరం నిర్మాణంలో అవినీతి లేదని

## జగన్ ప్రభుత్వమే చెప్పింది

- అన్నీ కొట్టుకుపోయి చివరికి గేట్లు మాత్రమే మిగిలాయి
- మా కష్టాన్ని బూడిదలో పోశారన్న చంద్రబాబు

అమరావతి: పోలవరం నిర్మాణంలో ఎలాంటి అవినీతి జరగలేదని రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వమే స్పష్టం చేసిందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు చెప్పారు. కేంద్రప్రభుత్వం అడిగిన ప్రశ్నకు రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వమే ఈ మేరకు తమ శాఖ నుంచి సమాచారం పంపిందని తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ 2019 నవంబర్ 13వ తేదీన పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు ఏమని సమాధానమిచ్చారో ఈ ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు? దీనిపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారు? మేం చేసిన పనుల్లో అవినీతి జరిగిందని దుష్ప్రచారం చేశారు. తన బంధువుతో కమిటీ వేయించి, చివరకు ఏమీ తేల్చలేక చేతులు ముడుచుకుని కూర్చున్నారు. సబ్జెక్ట్ తెలియదు.. నేర్చుకోరు.. అధికారులు చెప్పినా వినరు. అదీ జగన్ పనితనం. ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన తప్పిదాలు, లోపాలపై హైదరాబాద్ ఐఐటీ నివేదిక రూపంలో వాస్తవాలు బయటపెట్టింది.

2

పోలవరం అనే పుష్పహారాన్ని

## తెలుగుతల్లికి మణిహారంగా సమర్పించాలనుకున్నా

- భావోద్వేగానికి లోనైన చంద్రబాబు
- ప్రతి ప్రాజెక్టు వద్దకువెళ్లి జగన్ చేసిన ద్రోహాన్ని వివరిస్తానని వెల్లడి

3లో

## సొంత కంపెనీ కోసం గ్రానైట్ పరిశ్రమను దెబ్బతీసిన జగన్!

- టీడీపీ అధికారంలోకి వచ్చాక గతంలో మాదిరిగానే సబ్సిడీలిస్తాం
- జగన్ ప్రభుత్వం తెచ్చిన తప్పుడు జీఓలన్నీ రద్దుచేస్తాం
- మైనింగ్ రంగంపై మోపిన పన్నుల భారాన్ని తగ్గిస్తాం
- గ్రానైట్ పరిశ్రమదారులతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్



4

గ్రానైట్ కార్మికులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, విజయకుమార్, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా

## జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం



2లో

## 2200 కి.మీ. మైలురాయిని చేరుకున్న యువగళం

4

## 1 నుండి రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు చంద్రబాబు

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

7

పోలవరం అనే పుష్పహారాన్ని

## తెలుగుతల్లికి మణిహారంగా సమర్పించాలనుకున్నా

- భావోద్వేగానికి లోనైన చంద్రబాబు
- ప్రతి ప్రాజెక్టు వద్దకువెళ్లి జగన్ చేసిన ద్రోహాన్ని వివరిస్తానని వెల్లడి

అమరావతి: పోలవరం ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి తాను పడిన కష్టం, నేడు ప్రాజెక్టు దుస్థితి గురించి వివరిస్తూ చంద్రబాబు నాయుడు కొంత భావోద్వేగానికి గురయ్యారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 40 ఏళ్లపాటు ప్రజలు నన్ను ఆదరించారు.. నా తెలివితేటలు, శక్తిసామర్థ్యాలతో తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలపడానికి కృషి చేశాను.. దాని నమూనానే హైదరాబాద్ అభివృద్ధి.. ఐటీ పరిజ్ఞానాన్ని ఆయుధంగా మలిచాను.. దాంతో మనవాళ్లు ప్రపంచాన్ని జయించే స్థాయిలో ఉన్నారన్నారు. మరలా నా మనసుకి దగ్గరైన కార్యక్రమం పోలవరం నిర్మాణం.. నదుల అనుసంధానం. 69 నదులు పుష్పాలైతే, వాటిని మాలగా మార్చే దారమే పోలవరం. దాని నిర్మాణంతో పోలవరమనే పుష్పహారాన్ని తెలుగుతల్లికి సమర్పించి నా రుణం తీర్చుకోవాలనుకున్నాను. అదే జరిగితే నా జీవితానికి సార్థకత చేకూరినట్టే అని భావించాను.

పోలవరాన్ని ఎట్టి పరిస్థితుల్లో పూర్తిచేయడానికి నిరంతరం శ్రమించాను. కేంద్రమంత్రి గడ్కరీని కలవడానికి పండుగరోజున నాగ్‌పూర్‌లోని ఆయనింటికి వెళ్లాను. గడ్కరీ, మరో కేంద్రమంత్రి అరుణ్ జైట్లీ డబ్బులిస్తాం గానీ... భూ సేకరణ మాత్రం మీరే చేసుకోవాలన్నారు. ఏం చేయాలో అర్థంకాక అధికారులు, న్యాయవాదులతో మాట్లాడాను. చట్టంలో ఏం చెప్పారో.. ఇప్పుడేమంటున్నారో ఆలోచించమని గడ్కరీ, అరుణ్ జైట్లీలతో మాట్లాడాను. చివరకు వారు ఒప్పుకున్నారు. ఇవి చేసింది నా సొంతానికి, స్వార్థానికి కాదే, కేసుల కోసం చేయలేదే. నదుల అనుసంధానంతో రాష్ట్రం మెడలో మణిహారం వేద్దాం అని తాను భావిస్తే...ఆ కలను జగన్ నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ తలుచుకుంటే ఒక్కోసారి చాలా బాధేస్తుంది. తట్టుకోలేని ఆవేదన, ఆవేశం వస్తాయి. మరలా ఈ ప్రాజెక్టులన్నీ దారిలో పెట్టడానికి నిర్దిష్ట కాలపరిమితితో పనిచేస్తాను. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల వద్దకు వెళ్లి, వీళ్ల వ్యవహారాన్ని బాగోతాన్ని బట్టబయలు చేస్తాను. ప్రజలకు సమాధానం చెప్పేవరకు వదిలి పెట్టను. ఇప్పటి వరకు ప్రజలకు వీళ్లు చూపించారు.. ఇకనుంచి ప్రజలు వీళ్లకు చూపిస్తారు. నాలుగేళ్లలో తిట్టడం తప్ప, ఈ మంచి పని చేశానని వీళ్లు చెప్పగలరా? ముఖ్యమంత్రి, మంత్రులుగా ఉండి ఊరికే రంకెలేస్తేనో, బూతులు తిడితేనో, వ్యక్తిత్వ హననానికి పాల్పడితేనో సమస్యలు పరిష్కారం కావు అని చంద్రబాబు అన్నారు. తన బాధ, ఆవేదన ప్రజల కోసమే అని...వారిని చైతన్య పరచడానికి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే వారం నుంచి పర్యటిస్తానని చెప్పారు. ప్రతి ప్రాజెక్టు వద్దకువెళ్లి జగన్ ప్రభుత్వం చేసిన ద్రోహాన్ని వివరిస్తానని చంద్రబాబునాయుడు అన్నారు.

# రాష్ట్ర జీవనాడి పోలవరానికి జగనే శని

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని పుణ్యనదుల్లో పవిత్రగోదావరి ముఖ్యమైనది. గంగా, కావేరి అనుసంధానంతో దేశానికే మంచి జరుగుతుందని గతంలో వాజ్‌పేయ్ ప్రభుత్వానికి చెప్పాను.దానిపై ఎన్డీఏ ప్రభుత్వం సురేశ్ ప్రభు ఆధ్వర్యంలో ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీ వేసింది. ఏపనైనా శ్రద్ధ పెట్టిచేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయి.రాష్ట్రంలో నదుల అనుసంధానం చేయాలన్న ప్రగాఢ ఆకాంక్షతో పోలవరం నిర్మాణానికి సిద్ధపడ్డాను. అలాంటి ప్రాజెక్టును దుర్మార్గులు అహంకారంతో చేజేతులా నాశనం చేశారు. దేశంలో అతిపెద్ద ప్రాజెక్ట్ అయిన పోలవరాన్ని స్వార్థప్రయోజనాలకు తాకట్టుపెట్టే దుస్థితికి వచ్చారు. అందుకే అంటున్నాం.. పోలవరానికి జగనే శని అని చంద్రబాబు విమర్శించారు.

### రాష్ట్ర రూపురేఖలే మారిపోతాయి

గోదావరి నుంచి ప్రతిసంవత్సరం 2వేల నుంచి 4వేల టీఎంసీల నీరు సముద్రం పాలవుతోంది.. అ నీటిని సమర్థంగా వాడుకుంటే రాష్ట్రరూపురేఖలే మారిపోతాయని చంద్రబాబు తెలిపారు. 194 టీఎంసీల నీటిసామర్థ్యంతో పోలవరం నిర్మాణం మొదలెట్టాం. మరో 200టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకునే అవకాశముంది. 7.2లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. 28.50లక్షల మంది జనాభాకు తాగునీరు అందుతుంది.23.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించవచ్చు. 960 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి. పరిశ్రమలకు సమృద్ధిగా నీరు అందడంతోపాటు, వాటర్ టూరిజం అభివృద్ధికి అపార అవకాశాలు. రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లకు నీళ్లు అందించవచ్చు. 960 మెగావాట్ల హైడల్ పవర్ అందుబాటులోకి వస్తే, రాష్ట్రానికి విద్యుత్ సమస్యే ఉండదు. విద్యుత్ ధరలు బాగా తగ్గుతాయి. పవన, సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అదనంగా హైడల్ విద్యుత్ జతచేస్తే, మంచి ఫలితాలు సాధించవచ్చు. ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం జీవనాడి. పెద్ద ఆస్తి. 5 కోట్ల ప్రజల కల. ఈ కల సాకారమయ్యే వేళ దుర్మార్గుల చేతిలో బలైపోయింది. 50 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే ఏకైక నది. 100 మీటర్ల లోతైన డయాఫ్రమ్ వాల్, దేశంలో ఏ ప్రాజెక్ట్‌కు ఇంతలోతులో డయాఫ్రమ్ వాల్ నిర్మించలేదు. 20 మీటర్ల ఎత్తు, 15 మీటర్ల వెడల్పున్న అతిపెద్ద గేట్లు, 354 కిలోమీటర్ల పొడవున్న కుడి, ఎడమ కాలువలు. నిర్మాణపరంగా దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్. 24 గంటల్లోనే 32,315 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వర్క్ తో గిన్నిస్ రికార్డులకు ఎక్కింది. పోలవరం నుంచి భద్రాచలం వరకు పాపికొండలు, బ్రహ్మాండమైన అటవీప్రాంతంతో పర్యాటకాభివృద్ధికి గొప్ప అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.




### టీడీపీ హయాంలో పోలవరం పురోగతి

2014లో తాను ముఖ్యమంత్రి అవుతూనే ప్రాజెక్ట్ నిర్మాణంపై ఆలోచించానని చంద్రబాబు చెప్పారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి అత్యంత కీలకమైన 7 ముంపు మండలాలను తెలంగాణ నుంచి ఏపీలో కలపాలని అప్పుడే ఏర్పడిన కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని కోరాను. ఆ 7 మండలాలు రాకపోతే ప్రాజెక్ట్ పూర్తికాదు.. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయలేను అని భావించాను. అందుకే ముంపు మండలాలను విలీనం చేస్తే తప్ప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనని చెప్పాను. దాంతో 7 మండలాలను ఏపీలో కలుపుతూ కేంద్రం ఆర్డినెన్స్ జారీ చేసింది. తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధికి, ఎన్డీఏ ప్రభుత్వ సహకారానికి ఇదే నిదర్శనం. పాలనా పగ్గాలు చేపట్టాక అనేక సమస్యలున్నాయి...కానీ వాటిని అధిగమించి ప్రాజెక్ట్ నిర్మాణాన్ని 72 శాతం పూర్తిచేశాము. రూ.11,537 కోట్లు ఖర్చుపెట్టాము. డీ.పీ.ఆర్.-2 రూ.55,548 కోట్లకు సాంకేతిక కమిటీ ఆమోదం పొందేలా చేశాము. నెలకు రెండుసార్లు ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించానని చంద్రబాబు చెప్పారు.

### వైఎస్ నిర్వాకంతో ప్రాజెక్ట్ 10ఏళ్లు ఆలస్యం

2004లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్ని మధుకాన్, శీనయ్య అండ్ కంపెనీకి కట్టబెట్టారు. ప్రాజెక్ట్ హెడ్ వర్క్స్ పనులు నిర్లక్ష్యం చేశారు. కేవలం కాలువల తవ్వకంపై దృష్టిపెట్టారు. రైతులకు, నిర్వాసితులకు రూపాయి పరిహారం ఇవ్వలేదు. పొరుగు రాష్ట్రాలతో ఉన్న వివాదాల్ని పరిష్కరించలేదు. 2004 నుంచి 2014 వరకు కేవలం 5 శాతం పనులే జరిగాయి. రూ.423 కోట్లు ఖర్చుపెట్టారు. 2009 అగస్టులో ప్రాజెక్ట్ పనులు చేస్తున్న సంస్థల్ని రద్దుచేశారు. 2004లో ప్రాజెక్ట్ హెడ్ వర్క్స్ అవార్డైతే, 2009 వరకు వాటిలో ఎలాంటి పురోగతి లేదు. మొత్తం ప్రాజెక్టుని సమస్యల సుడిలోకి నెట్టేశారని చంద్రబాబు అన్నారు.

### ప్రాజెక్ట్‌లో కీలకమైన కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్‌ల ప్రాముఖ్యత...

గోదావరి ప్రవాహాన్ని పూర్తిగా దారి మళ్లించి, ప్రధాన డ్యామ్ నిర్మించాల్సి ఉంటుందని చంద్రబాబు చెప్పారు. నీరు లీకవకుండా పునాదిని పటిష్టం చేసేలా డయాఫ్రమ్ వాల్ నిర్మాణం చేపట్టాం. ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్‌కు పునాదిగా డయాఫ్రమ్ వాల్ నిర్మించాం. ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ నిర్మించడానికి కాఫర్ డ్యామ్ నిర్మించాం. డ్యాం డిజైన్ రివ్యూకమిటీ, పీపీఏ అనుమతితో పనులు చేశాం. కాఫర్ డ్యామ్ నిర్మాణం పూర్తిచేశాం...2 కిలోమీటర్ల పొడవున డయాఫ్రమ్‌వాల్ నిర్మించాం. డయాఫ్రమ్ వాల్ నిర్మాణ ప్రక్రియను పీపీఏ కూడా సర్టిఫై చేసి,బాగుందని కితాబిచ్చింది.ఎగువ కాఫర్ డ్యామ్, దిగువ కాఫర్ డ్యామ్ పూర్తి అయింది. మిగిలింది ఈ.సీ.ఆర్.ఎఫ్ డ్యామే. అది కొనసాగించి ఉంటే, 2020 జూన్ కే నీరు పారేవని చంద్రబాబు అన్నారు.

### మా హయాంలో 72 శాతం పనులు.. జగన్ వచ్చాక కేవలం 4 శాతం

మా హయాంలో 72శాతం పనులు పూర్తిచేస్తే, వీళ్లు వచ్చాక కేవలం 4శాతం చేశారు. కేవలం రూ.4,6111కోట్లు ఖర్చు చేశారు. టీడీపీ హయాంలో ప్రాజెక్ట్ నిర్మాణానికి పీపీఏ, కేంద్ర మంత్రుల ప్రశంసలు.. అవార్డులు..గిన్నిస్ రికార్డులు లభిస్తే, ఇప్పుడు కేంద్రంతో చీవాట్లు తింటున్నారు. నాడు మేం పోలవరాన్ని ప్రజలకు చూపించాం.. బస్సుల్లో తరలించి, వారికి దాని ప్రాముఖ్యతను తెలియచేశాం. వీళ్లు వచ్చాక దాన్ని నిషేధిత ప్రాంతంగా మార్చారు. వరదలు వస్తే నిర్వాసితుల్ని గాలికి వదిలేశారు.రెండు టమాటాలు. బంగాళాదుంపలు చేతిలో పెట్టి చేతులు దులుపుకున్నారు. భూములిచ్చిన వారిని ఆదుకోలేని ప్రభుత్వం కూడా ప్రభుత్వమేనా? 2010-11 ధరల అంచనా ఆధారంగా మేం నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని చూస్తే, తాము అధికారంలోకి వస్తే రెట్టింపు పరిహారం ఇస్తామని నిర్వాసితుల్ని జగన్ వంచించారు. నాలుగేళ్లలో నిర్వాసితులకు ఒక్క ఇల్లు కూడా కట్టలేదని చంద్రబాబు అన్నారు.

### జగన్ అడుగుపెట్టారు.. పోలవరానికి దుర్గతి పట్టింది

ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ వచ్చీరాగానే రివర్స్ టెండరింగ్ అన్నారు. ప్రాజెక్ట్ వ్యయం తగ్గిస్తానని, ఇన్ని వందల కోట్లు తగ్గాయని ప్రగల్భాలు పలికారు. అలా చేయవద్దని చెప్పినా వినలేదు. పాత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆలోచించండి.. పనులు రద్దుచేస్తే అనేక సాంకేతిక, న్యాయపరమైన సమస్యలు వస్తాయని చెప్పినా ఖాతరు చేయకుండా మూర్ఖత్వంతో ముందుకెళ్లారు. ప్రస్తుతం ప్రాజెక్ట్ పనులుచేస్తున్న కాంట్రాక్ట్ సంస్థ పనితీరు సంతృప్తికరంగా ఉందని, మార్చవద్దని 2019 ఆగస్ట్ 13న పీపీఏ (పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ) కూడా చెప్పింది. 2009లో వైఎస్ కాంట్రాక్ట్ సంస్థను మార్చడం వల్ల పనులు నిలిచిపోయాయని చెప్పింది. కొత్త కాంట్రాక్ట్ సంస్థ రావడంవల్ల పనుల్లో ఆలస్యం జరుగుతుందని, పాత సంస్థ చేసిన పనులకు కొత్తసంస్థ బాధ్యత వహించదని చెప్పింది. అయినా ఈ మూర్ఖుడు వినలేదు. ఈ ప్రభుత్వ నిర్ణయాలపై చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్‌కే జైన్ 2019 ఆగస్టు 16వ తేదీన ఒక లేఖ రాశారు. దానిలో చాలా స్పష్టంగా రీ టెండరింగ్ నిర్ణయం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తుందన్నారు. ఎవరుచెప్పినా వినకుండా జగన్ ముందుకెళ్లారు. చివరకు ఒక దుర్మార్గుడి మూర్ఖత్వానికి పోలవరం బలైంది. రివర్స్ పాలనతో రాష్ట్రాన్నే రివర్స్‌లోకి నెట్టారని చంద్రబాబు విమర్శించారు.



# 2200 కి.మీ. మైలురాయిని చేరుకున్న యువగళం

- ఒంగోలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు శిలాఫలకం
- ఒంగోలు, సంతనూతలపాడులో పూర్తయిన పాదయాత్ర



యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర 168వ రోజు ఒంగోలు, సంత నూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉత్సాహంగా సాగింది. సైకో పాలనలో బాధితులుగా మారిన ప్రజాగళమే యువ గళమై మహోజ్వలంగా సాగుతున్న నారా లోకేష్ పాదయాత్ర ఈరోజు ఒంగోలు నియోజకవర్గం త్రోవ గుంట వద్ద 2200 కి.మీ. మైలురాయి చేరుకుంది. ఈ సంద ర్భంగా ఒంగోలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు హామీ ఇస్తూ శిలాఫలకా న్ని ఆవిష్కరించారు. దీనివల్ల కొద్దిపాటి వర్షానికే తటాకంలా మారుతున్న ఒంగోలు నగరానికి జలదిగ్బంధం నుంచి విముక్తి కలుగుతుంది. పాదయాత్ర ప్రారంభానికి ముందు ఒంగోలు శివారు రవిప్రియ ఫం క్షన్ హాలు ఎదుట క్యాంప్ సైట్‌లో గ్రానైట్ పరిశ్రమదారులతో సమావేశమైన యువ నేత వారి సాధకబాధలు తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంలో సుమారు 1500 మంది యువనేతతో ఫోటలు దిగారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్రకు దారిపొడవు నా యువనేతకు అపూర్వస్వాగతం లభిం చింది. అడుగడుగునా మహిళలు యువ నేతకు హారతులిస్తూ నీరాజనాలు పట్టారు. ఏడుగుండ్లపాడు వద్ద సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించగా, ఇన్‌చార్జి బి.విజయకుమార్ నేతృత్వంలో కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఒం గోలు మంగమ్మకాలేజి సెంటర్, అగ్రికల్చ రల్ మార్కెట్ యార్డు, త్రోవగుంట, సంత నూతలపాడు నియోజకవర్గం ఏడుగుండ్ల పాడు,సీతారాంపురం కొష్టాలు, మద్దిపాడు, వెల్లంపల్లి మీదుగా గుండ్లాపల్లి శివారు విడిది కేంద్రానికి చేరుకున్నారు. 168వ రోజు యువనేత లోకేష్ 19 కి.మీ దూరం పాదయాత్ర చేశారు. ఇప్పటి వరకు యువ గళం పాదయాత్ర 2216.1 కి.మీ. పూర్త యింది.ఒంగోలు,సంతనూతలపాడు అసెం బ్లీ నియోజకవర్గాల్లో పూర్తయిన యువ గళం శనివారం అద్దంకి నియోజకవర్గం లోకి ప్రవేశించనుంది.

# సొంత కంపెనీ కోసం గ్రానైట్ పరిశ్రమను దెబ్బతీసిన జగన్!



ఒంగోలు: ఇప్పుడు రాష్ట్రంలో దోపిడీ దార్లు, పేదలకి మధ్య యుద్ధం జరుగు తోంది, దోపిడీదారు జగన్ పాలనలో అన్ని రంగాల ప్రజలు బాధితులే, వైసీపీ పాలన లో జనం భయంతో బతుకుతు న్నారు, గత నాలుగేళ్లుగా మైనింగ్ రంగంపై ఆధార పడిన లక్షలాదిమంది కార్మికుల పొట్టగొట్టా రని టీడీపీ యువనేత నారా లోకేష్ పేర్కొ న్నారు. ఒంగోలుశివారు రవిప్రియ ఫంక్షన్ హాలు ఎదుట క్యాంప్‌సైట్‌లో గ్రానైట్ పరి శ్రమ దారులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమపై రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది ఆధార పడి జీవిస్తుండగా, అలాంటి రంగాన్ని జగన్ దెబ్బకొట్టాడు. జగన్ మైని ంగ్ కంపెనీ కోసం రాష్ట్రంలో ఉన్న ఇతర అన్ని మైనింగ్ యజమానులను వేధిస్తున్నా రు. గ్రానైట్‌ని ఇండస్ట్రీగా గుర్తించి టీడీపీ హయాంలో రాయితీలు, ప్రోత్సాహకాలు ఇచ్చింది. టీడీపీ ప్రభుత్వంలో ఎప్పుడూ గ్రానైట్ పరిశ్ర మను వేధించలేదు. జగన్ గ్రానైట్ పరిశ్రమను మోసం చేసి సంక్షో భంలోకి నెట్టాడు. రాష్ట్రంలో తమ కంపెనీ తప్ప వేరే కంపెనీ ఉండ కూడదన్న విధం గా జగన్‌వ్యవహార శైలి ఉంది.

### రాయల్టీ వందశాతం పెంచేశాడు!

జీఓ. 42 తెచ్చి రాయల్టీని వంద శాతం పెంచేశాడు.జీఓ.65 తెచ్చి డెడ్‌రెంట్‌ని 10 రెట్లు పెంచేసాడు. సెక్యూరిటీ డిపాజిట్ 3 రెట్లు పెంచాడు. జీఓ.90 తీసుకొచ్చి మైని ంగ్ కంపల్సరీ పేరుతో ముందే పన్నులు వసూలు చేస్తున్నాడు. జీఓ.13 తెచ్చి ఎస్టా బ్లిష్మెంట్ అండ్ ఆపరేషన్స్ ఫీజు భారీగా పెంచేశాడు. జీఓ.63 తెచ్చి ప్రైవేట్ వ్యక్తుల కు రాయల్టీ వసూలు చేసే హక్కు కల్పిస్తు న్నాడు. జగన్ చీమకుర్తి వచ్చినప్పుడు అనే క హామీలు ఇచ్చాడు. రాయల్టీ, కరెంట్ ఛార్జీలు తగ్గిస్తాం అని హామీ ఇచ్చి మాట తప్పాడు. జగన్ మైనింగ్ రంగాన్ని దెబ్బ తీసే విధంగా రాయల్టీ, కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెంచేశాడు. టీడీపీ అధికారం లోకి వచ్చిన వెంటనే మెరుగైన గ్రానైట్ పాలసీ తీసుకొస్తాం. ఇతర రాష్ట్రాల్లో అమ లు అవుతున్న మంచి పాలసీలు అధ్యయ నం చేసి మెరుగైన పాలసీ అమలు చేస్తాం.

### గతంలో ధరకే విద్యుత్ అందజేస్తాం!

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కరెంట్ ఛార్జీలు తగ్గిస్తాం. గతంలో ఇచ్చిన రేటుకే గ్రానైట్ పరిశ్రమకు విద్యుత్ అంది స్తాం. మైనింగ్ రంగంపై జగన్ పెంచిన పన్నులు అన్ని తగ్గిస్తాం. మైనింగ్ పరిశ్రమను ఆదుకొనే బాధ్యత నేను తీసుకుంటా. మీ నుండి కోరేది ఒక్కటే ఎక్కువ మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. జగన్ మైనింగ్ పరిశ్రమను దెబ్బతీస్తూ తీసుకొచ్చిన అన్ని జీఓలు రద్దుచేస్తాం. మైనింగ్ యజమా నులుపై పెట్టిన అక్రమ కేసులు టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎత్తేస్తాం.

### ట్రాన్స్ పోర్టు రంగాన్ని కూడా దెబ్బతీశారు!

ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థని జగన్ కోలుకో లేని దెబ్బ తీసాడు. ఓవర్ లోడ్ పెనాల్టీ, గ్రీన్ ట్యాక్స్, సర్వీస్ ఛార్జీలు విపరీతంగా పెంచేశాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ పెంచిన పన్నులు తగ్గించి ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని కాపాడతాం. పెట్రో ల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగి పోయాయి. జగన్ పన్నుల దెబ్బకి పెట్రోల్, డీజిల్ ధరల్లో ఏపి నంబర్ 1గా ఉంది. టిడిపి అధికారంలోకివచ్చిన వెంటనే పెట్రో ల్, డీజిల్‌పై పన్నులు తగ్గించి ధరలు తగ్గి స్తాం. ఎక్స్ పోర్ట్ చెయ్యడానికి మీపై భారం పడకుండా అన్ని కంపెనీల కంటైనర్లు అందుబాటులోకి తీసుకొస్తాం.

### రూ. 4ఉన్న విద్యుత్ యూనిట్ ధర రూ. 7కి పెంచారు: గ్రానైట్ వ్యాపారులు

టీడీపీ హయాంలో రూ.4 ఉన్న యూని ట్ విద్యుత్ ధర జగన్ పాలనలో రూ.7కి పెరిగిపోయింది. జగన్ కరెంట్ ఛార్జీలు తగ్గిస్తా అని మమ్మల్ని మోసం చేసాడు. 4 లక్షల మందికి ఉపాధి గా ఉన్న చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమను జగన్ నాశనం చేశాడు. జగన్ పాలనలో 800 ఫ్యాక్టరీల్లో సగం మూతపడ్డాయి. గ్రానైట్ ఎగుమతి చెయ్యడానికి ఇబ్బంది పడుతున్నాం. కృష్ణపట్నం పోర్టు అదానీకి ఇచ్చి ఇతర కంపెనీల కంటైనర్లు రాకుండా చెయ్యడం వలన ఎగుమతులపై ఒక్కో కంపెనీకి రూ.60 వేలు అదనంగా ఖర్చు అవుతుంది. రాయల్టీ తగ్గిస్తానని హామీ ఇచ్చిన జగన్ ఇప్పుడు వంద శాతం పెంచి మా పొట్ట కొట్టాడు. మైనింగ్ యాజ మానులపై విపరీతమైన జరిమానాలు వేసి వేధిస్తున్నారు. గ్రానైట్ ట్రాన్స్‌పోర్ట్ రంగాన్ని జగన్ దెబ్బతీసాడు. ఓవర్ లోడ్ పేరుతో వేధిస్తున్నారు. జరిమానాలు విపరీతంగా పెంచేతారు. రూ.2 వేలు ఉన్న ఓవర్ లోడ్ పెనాల్టీని జగన్ రూ.20 వేలు చేసాడు. టన్ను పై వెయ్యి ఉన్న పెనాల్టీ జగన్ రెండు వేలు చేసాడు. 400 లారీలు గతంలో తిరిగేవి ఇప్పుడు కేవలం 40 లారీలు తిరిగే పరిస్థితి వచ్చింది.











## ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలి:
### ఒంగోలు రైతులు

ఒంగోలు అగ్రికల్చర్ మార్కెట్ యార్డువద్ద రైతులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పొగాకు, శనగ, మిర్చివంటి వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధరల కోసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేయాలి. జామాయిల్,సుబాబుల్ పంటలకు టన్నుకు రూ.5వేలు ఇప్పించాలి. గత పాలనలో రైతులకు ఇచ్చిన సబ్సిడీ పథకాలు, యంత్రాలు, పరికరాలు ఇవ్వాలి. వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిన డ్రిప్ విధానాన్ని కొనసాగించాలి. నరేగా పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేయాలి. రైతులకు వడ్డీలేని రుణాలు, వ్యవసాయం కోసం బంగారంపై తీసుకున్న రుణాలకు 3శాతం రాయితీ పునరుద్ధరించాలి. ఆక్వా రైతులకు నాణ్యమైన సీడ్ ఇవ్వాలి. రొయ్యల ధరలు స్థిరీకరించి గిట్టుబాటు ధర ఇప్పించాలి.ఒంగోలు డైరీని పునరుద్ధరించి పాడి రైతులకు అదుకోవాలి.

#### రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు

వ్యవసాయంపై అవగాహనలేని ముఖ్యమంత్రి కారణంగా రాష్ట్రంలో అన్నదాతలు సంక్షోభంలో కూరుకుపోయారు. అసమర్ధ విధానాలతో దేశం మొత్తమ్మీద ఏపీ రైతులను అప్పుల్లో మొదటిస్థానంలో నిలిపారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో రైతుల ఆత్మహత్యల్లో ఏపీ3వ స్థానానికి చేరింది.పొగాకు, మిర్చి, శనగ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటాం.జామాయిల్, సుబాబుల్ రైతులకు గిట్టుబాటు ధర ఇప్పిస్తాం.టీడీపీ పాలనలో అమలైన సబ్సిడీ, ఇతర వ్యవసాయ పథకాలు పునరుద్ధరిస్తాం.నరేగా పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానించి పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తాం.ఆక్వారంగానికి ఎటువంటి షరతులు లేకుండా యూనిట్ రూ.1.50పైసలకు విద్యుత్ అందజేస్తాం.ఒంగోలు డైరీని పునరుద్ధరించి పాడిరైతులకు అండగా నిలుస్తాం.అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల ఆర్థిక సాయం అందిస్తాం.

## ఇళ్ల స్థలాలు లేక అవస్థలు:
### ఏడుగుండ్లపాడు దళితులు



సంతనూతలపాడు నియోజకవర్గం ఏడుగుండ్లపాడు దళితులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామ దళితులకు ఇళ్ల స్థలాలు లేక అవస్థలు పడుతున్నారు.ఒక్కో ఇంట్లో 5 కుటుంబాలు కాపురం ఉండాల్సి వస్తోంది.దళితులకు నేటికీ శ్మశానం లేదు.వర్షాకాలంలో మా కాలనీలు నీటమునిగి ఇబ్బందులు పడుతున్నాం.డ్రైనేజీలు, రోడ్లు, సదుపాయాలు లేక నిత్యం రోగాల బారిన పడుతున్నాం.మా కాలనీలో విద్యావంతులు అత్యధికంగా ఉన్నప్పటికీ ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక కూలి పనులకు వెళుతున్నాం.మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి.

#### స్థలాలతో పాటు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం

గత ప్రభుత్వం దళితులకు అమలుచేసిన 27సంక్షేమ పథకాలను రద్దుచేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి.వైసిపి అధికారంలోకి వచ్చాక ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.28,147కోట్లు దారిమళ్లించారు.పేదలకు ఇచ్చే సెంటుపట్టా పేరుతో కూడా జగన్ అండ్ కో రూ.7వేల కోట్లు కొట్టేశారు.టీడీపీ హయాంలో దళితవాడల నుంచే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.మేం అధికారంలోకి వచ్చాక ఎస్సీ కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతాం.ఎస్సీ కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాం.అర్హులందరికీ ఇళ్లస్థలాలతో పాటు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం.పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

# ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు
### ఒంగోలు నిరుద్యోగ యువత



ఒంగోలు మంగమ్మకాలేజిజంక్షన్‌లో నిరుద్యోగ యువకులు యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలోని లక్ష లాది యువత గత నాలుగేళ్లుగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతియేటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి మమ్మల్ని మోసం చేశారు. టీడీపీ పాలనలో అమలు చేసిన నిరుద్యోగ భృతిని రద్దుచేశారు. ఉద్యోగా వకాశాలు లేక ప్రకాశం జిల్లాకు చెందిన యువతీ యువకులు పొరుగు రాష్ట్రాలకు వలసవెళ్తున్నారు.మీరు అధికారంలోకి వచ్చాక ప్రకాశంజిల్లా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించండి.

#### 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

ఎన్నికల్లో యువతకు అనేక హామీలిచ్చిన జగన్ దారుణంగా మోసగించారు.అధికారంలోకి వచ్చాక 2.30లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానని చెప్పి మొఖం చాటేశారు.ప్రశ్నించిన యువతపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపుతున్నాడు.ఇంజినీరింగ్, పీజీ చేసిన యువతకు వలంటీర్ ఉద్యోగాలిచ్చి వెట్టిచాకిరీ చేయిస్తున్నారు.జగన్ మాయమాటలు నమ్మి మోసపోయిన 470మంది యువకులు నిరాశ,నిస్పృహతో ఆత్మహత్య చేసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే 2024 జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం పథకం ద్వారా ప్రతినెలా రూ.3వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తాం.ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల ద్వారా 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రకాశంజిల్లాను ఫార్మా హబ్‌గా తీర్చిదిద్ది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, వలసలను నివారిస్తాం.

# బీమా సదుపాయం కల్పించాలి: వర్జీనియా పొగాకు రైతులు



సంతనూతలపాడు నియోజకవర్గం సీతారాంపురం కొష్టాల వద్ద ప్రకాశంజిల్లా వర్జీనియా పొగాకు రైతులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రకాశంజిల్లా వెనుకబడిన ప్రాంతం, వర్షాధారంపై ఆధారపడి పంటలు పండిస్తున్నాం.మా జిల్లాలో లక్షలాది మంది రైతులు పొగాకు పంటపై ఆధారపడి జీవిస్తున్నారు.పొగాకు రైతులు గిట్టుబాటు ధర లేక నష్టాల్లో కూరుకుపోయాం.పొగాకు పంటను ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో చేర్చి బీమా సదుపాయం కల్పించాలి.సిగరెట్లపై 1శాతం సెస్ విధించి ఆ నిధిద్వారా మమ్మల్ని ఆదుకోవాలి.వర్జీనియా పొగాకుకు కనీస మద్దతు ప్రకటించాలి.పొగాకు కొనుగోళ్లలో ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్ మెంట్ (ఎఫ్ డిఐ)ని అనుమతించి పొగాకు రైతులను ఆదుకోవాలి. పొగాకు పంటకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించి పెట్టుబడులు తగ్గించాలి.పొగాకు పంటకు వాడే ఎరువులకు సబ్సిడీ ఏర్పాటు చేయాలి.సల్ఫేట్ ఆఫ్ పొటాష్ ను సబ్సిడీ పరిధిలోకి తెచ్చి పొగాకు రైతులకు అందించాలి.

#### కేంద్రంతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తాం

రాష్ట్రంలో నాలుగేళ్ల సైకోపాలనలో అన్నివర్గాల రైతులు తీవ్ర నష్టాల్లో చిక్కుకున్నారు.రాష్ట్రంలో పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు దివంగత ఎన్టీఆర్ కందుకూరులో పొగాకు బోర్డు ఏర్పాటు చేశారు. పొగాకుకు రేటు లేకపోతే కిలోకి అదనంగా రూ.5 ఇచ్చి ఆదుకుంది చంద్రబాబు నాయుడు. పొగాకు కొనుగోళ్లలోకి ఎఫ్‌డిఐలు, పొగాకు పంటకు బీమా కల్పించే విషయమై కేంద్రంతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తాం.అధికారంలోకి వచ్చాక పొగాకు పండించే రైతులకు సబ్సిడీపై ఎరువులను అందిస్తాం.

# సమస్యలు పరిష్కరించాలి: మద్దిపాడు గ్రామస్తులు

సంతనూతలపాడు నియోజకవర్గం మద్దిపాడు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. మద్దిపాడు గ్రామంలో డ్రైనేజీలు అధ్వాన్నస్థితిలో ఉన్నాయి.ఎస్.బి.ఐ నుండి ఎన్.హెచ్-16 వరకు సిమెంటు రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చేయాలి. ముస్లిం,యాదవ, ఇందిరమ్మ, ఎస్సీ కాలనీల్లో మురుగునీరు వెళ్లేలా డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలి. టీడీపీ పాలనలో 2018లో జీఓ 876ద్వారా మా గ్రామానికి రూ.1.50 కోట్లు మంజూరు చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.5కోట్లు మంజూరు చేశారు.వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ పనులను రద్దు చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

#### మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తాం

జగన్మోహన్ రెడ్డి పరిపాలన గ్రామాలకు శాపంగా మారింది.పంచాయతీలకు చెందిన అభివృద్ధికి నిధులు ఇవ్వకపోగా, 14,15 కమిషన్ నిధులు 9వేల కోట్లను జగన్ ప్రభుత్వం దొంగిలించింది. దీంతో గ్రామాల్లో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయి.జగన్ ప్రభుత్వ చర్యల కారణంగా గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధుల్లేని దుస్థితి నెలకొంది.గత టీడీపీ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కి.మీ.ల సీసీ రోడ్లు నిర్మించాం.అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో నిలిచిపోయిన రోడ్లు, డ్రైనేజీలు, కాలనీల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. గ్రామపంచాయితీల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేసి గతవైభవం చేకూరుస్తాం.







# అభయహస్తం డబ్బులు మాయం

## వెల్లంపల్లి గ్రామ మహిళలు



### పన్నుల భారం కారణంగా నష్టాల్లో పరిశ్రమలు:

**గుండ్లాపల్లి గ్రామస్తులు**

సంతనూతలపాడు నియోజకవర్గం గుండ్లాపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గుండ్లాపల్లిలో గల ఏపీఐఐసీ గ్రోత్ సెంటర్‌లోని గ్రానైట్, ఇతర పరిశ్రమలు భారీ కరెంటు బిల్లులు, ఇతర పన్నుల భారం కారణంగా నష్టాల్లో నడుస్తున్నాయి. గ్రానైట్‌పరిశ్రమకు అనుబంధంగా ఉన్నలారీ యాజమానులు కూడా కిరాయిలు గిట్టుబాటుకాక తీవ్రఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో రోడ్లు,డ్రైనేజీలు అధ్వాన్నంగా తయారయ్యాయి. శ్మశాన వాటిక స్థలాన్ని సెంటు పట్టాలుగా ఇవ్వడం వల్ల కొంతభాగం మాత్రమే మిగిలిఉంది. గ్రామంలో ఇళ్లులేని బీసీ, ఎస్సీ,ఎస్టీ, ఈబీసీలకు ఇళ్లస్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.

### మెరుగైన విధానాలతో చేయూతనిస్తాం

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జె-ట్యాక్స్ వేధింపులతో గ్రానైట్ పరిశ్రమల సంక్షోభంలో కూరుకుపోయింది. జగన్ కరెంటు బిల్లులబాదుడుతో రాష్ట్రంలోని వేలాది పరిశ్రమలు మూతబడ్డాయి. మోయలేని పన్నుల భారంతో రవాణారంగం తీవ్రంగా దెబ్బతింది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెరుగైన గ్రానైట్ పాలసీతో గ్రానైట్ పరిశ్రమకు చేయూతనిస్తాం. గతంలో మాదిరిగా రాయితీలు ఇచ్చి గ్రానైట్ ఫ్యాక్టరీలు, కార్మికులకు అండగా నిలుస్తాం.గుండ్లాపల్లి గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలతోపాటు ఇళ్లు నిర్మించి ఇస్తాం.రోడ్లు, డ్రైనేజీ ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

సంతనూతలపాడు నియోజకవర్గం వెల్లంపల్లి గ్రామ మహిళలు యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. డ్వాక్రా సంఘంలో మేం దాచుకున్న అభయహస్తం డబ్బులు మాయమయ్యాయి. టీడీపీ పాలనలో రూ.5లక్షలకు పావలా వడ్డీ అమలైంది, నేడు రూ.3లక్షలకే వర్తిస్తోంది. మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలపై చర్యలు తీసుకోవాలి. కరెంటు బిల్లు తగ్గించి కుటీర పరిశ్రమలు, చేనేతలను ఆదుకోవాలి. టీడీపీ పాలనలో ఉన్న డ్వాక్రా మహిళలను అన్యాయంగా గ్రూపులనుంచి తొలగించి, వైసీపీ వాళ్లను పెడుతున్నారు.వివిధ కారణాలు చూపి పెన్షన్లు రద్దు చేస్తున్నారు. ఒకనెల పెన్షన్ తీసుకోకపోతే దాన్ని రద్దు చేస్తున్నారు. చంద్రన్న బీమా తొలగించడంతో అనేక కుటుంబాలు ఆర్థిక సాయం లేక ఇబ్బందులు పడుతున్నాయి. మా గ్రామంలో స్పిన్నింగ్ మిల్లు కరెంటు బిల్లులు పెరగడంతో ఉద్యోగులను తగ్గించేశారు.



### అభయహస్తం పథకాన్ని పునరుద్ధరిస్తాం

డ్వాక్రామహిళలకు చెందిన అభయహస్తం నిధులు రూ2,500 కోట్లను దొంగిలించి మహిళలను మోసగించిన నయవంచకుడు జగన్మోహన్ రెడ్డి. జగన్ అధికారంలోకి వచ్చాక గ్యాస్, నిత్యావసరాలు ధరలు పెంచి పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థికభారం మోపారు. 9సార్లు కరెంటు, 3సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచి పేదల జేబులకు చిల్లు పెట్టారు. టీడీపీ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా మహిళలకు రూ.20వేల కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందించాం. అధికారంలోకి వచ్చాక డ్వాక్రా మహిళలకు గతంలో అమలుచేసిన అభయహస్తం పథకాన్ని పునరుద్ధరిస్తాం. వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా తొలగించిన పెన్షన్లు, చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరిస్తాం. జగన్ ప్రభుత్వం పేదలపై మోపిన అన్నిరకాల పన్నులను సమీక్షించి, ఉపశమనం కలిగిస్తాం.



## ఓటర్ల జాబితా సవరణ మరో 15 రోజులు పొడిగించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడి లేఖ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని మరో 15 రోజులు పొడిగించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాశారు. అసలే నత్త నడక నడుస్తున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చాలా ప్రాంతాల్లో తీవ్రంగా ప్రభావితమయిందన్నారు. భారీ వర్షాలకు అనేక ప్రాంతాలలో కార్యకలాపాలు స్తంభించిపోయాయన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో అనుభవం లేని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ఓ)లుగా నియమించటంతో ఈ కార్యక్రమం చురుకుగా సాగటం లేదన్నారు. వారి స్థానంలో రెవెన్యూ, అంగన్ వాడీ, పంచాయితీ, టీచర్లను బీఎల్ఓలుగానియమించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళాశక్తితో రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పు రాబోతుంది

ప్రచార రథయాత్ర వాహనాలను ప్రారంభించిన జ్యోతుల నెహ్రూ, నవీన్



జగ్గంపేట (చైతన్యరథం): మహిళా శక్తితో రాజకీయాలలో పెనుమార్పు రాబోతుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. శుక్రవారం జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహిళా శక్తి రథయాత్రను కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అధ్వర్యంలో ప్రారంభించారు. చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తు గ్యారంటీ, మహిళా శక్తి పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో ఇంటింటికి పర్యటించారు. మహిళా శక్తి తోనే రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పు రాబోతుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకురాళ్లు ఇంటి ఇంటికి తిరుగుతూ మహాశక్తి పథకాల కరపత్రాలను పంచుతూ రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వ ఆవశ్యకతను తెలియజేశారు. టీడీపీ ప్రభుత్వం మహిళలకు రక్షణ కవచంలా పనిచేసేదన్నారు. వైసీపీ పాలన మహిళలకు పెనుభారంగా మారిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు ను కాపాడి రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి మహిళా శక్తి కృషి చెయ్యాలని జ్యోతుల నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగుమండలాలపార్టీ అధ్యక్షులు చదరం చంటిబాబు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, మంగ రౌతు రామకృష్ణ, కోర్పు సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# బీసీలపై జగన్‌రెడ్డి నీతిలేని రాజకీయం

- పథకాలు ఆపేసి, సబ్సిడీలు రద్దు చేసి ఏం ఉద్ధరించారు
- నిధులు, విధులు లేని పదవులు బీసీలకు.. నిధులు, అధికారాలు సొంత వారికా?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు ధ్వజం

అమరావతి (చైతన్యరథం): బీసీ కులాలకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నీతి లేని రాజకీయాలు చేస్తున్నారని పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు విమర్శించారు. బీసీ లంటే బ్యాక్ వార్డ్ కులాలు కాదు.. బ్యాక్ బోన్ కులాలని నిరూపించింది తెలుగుదేశం పార్టీ అన్నారు. బీసీల వెన్నెముకను విరగ్గొట్టింది జగన్ రెడ్డి అని శుక్రవారం ఒక ప్రకటనలో కళా వెంకట్రావు ఆరోపించారు. బీసీ సమస్యలపై యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ స్పందనతో జగన్ రెడ్డి అండ్ కో దొంగల ముఠాకు వణుకు మొదలైంది. వైసీపీ పునాదులు కదులుతున్నాయి. అందుకే.. తెల్లవారగానే అధికార పార్టీ నేతలు చెవి కోసిన మేకల్లా అరుస్తున్నారు. బీసీ.. అనే పదం పలికే కనీస అర్హత కూడా జగన్ రెడ్డికి, ఆయన ముఠాకు లేదు. జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనంతా బీసీలను భక్షించడం తప్ప చేసిందేమీ లేదు. టీడీపీ హయాంలో కార్పొరేషన్ల ద్వారా రుణాలు, సబ్సిడీలు, రాయితీలు ఇచ్చి చేతి వృత్తుల్ని ప్రోత్సహిస్తే.. జగన్ రెడ్డి అన్నీ రద్దు చేసి బీసీలను అణగదొక్కుతున్నారు. జగన్ రెడ్డి చెప్పేదొకటి చేసేదొకటి అనేందుకు నామినేటెడ్ పదవులు, నిధులు, సబ్సిడీలు సహా అన్నింటిలో స్పష్టంగా కనిపిస్తోంది. నామినేటెడ్ పదవులు, పనుల్లో రిజర్వేషన్లు అంటూ మాయ చేస్తున్న జగన్ రెడ్డి.. బీసీ కార్పొరేషన్లలో బీసీలకు తప్ప వేరొకరికి అవకాశం లేదు కాబట్టే బీసీలను నియమించారు. చిన్న చిన్న పదవుల్లో రిజర్వేషన్లు అమలు చేశారు తప్ప.. ఏపీపీఎస్సీ, టీటీడీ, ప్రభుత్వ సలహాదారులు, యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్లలో రిజర్వేషన్ ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలి. బలహీనవర్గాలకు బలహీన పదవులా.. జగన్ రెడ్డి వర్గానికి అధికారాలుండే పదవులా? టీడీపీ హయాంలో రాష్ట్రంలోని అన్ని పెద్ద కార్పొరేషన్లకు చైర్మన్లుగా బీసీలు ఉంటే.. ప్రస్తుతం ఎవరిని నియమించారో సమాధానం చెప్పే ధైర్యం ఉందా? జగన్ రెడ్డి బీసీలకు చేసిన ద్రోహాన్ని గుర్తించి గద్దిస్తుండడంతో.. మాటలతో మాయ చేసేందుకు సిద్ధమయ్యారు. రేషన్, పెన్షన్, ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా బీసీ బడ్జెట్లో చూపించడానికి జగన్ రెడ్డి ముఠా సిగ్గుపడాలి. టీడీపీ హయాంలో చేపట్టిన బీసీ భవనాలు, కమ్యూనిటీ హాల్స్, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, పారిశ్రామిక రాయితీలు నిలిపివేయడం బీసీలను అణగదొక్కడం కాదా? రేపల్లెలో పదో తరగతి చదివే బాలుడిని పెట్రోల్ పోసి కాల్చేస్తే జగన్ రెడ్డి స్పందించకపోగా, అసలు నిందితుడు వెన్నీ రెడ్డి పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చకపోవడం రాజకీయ వివక్ష కాదా? విజయనగరంలో ఏగిరెడ్డి కృష్ణ మాస్టారుని వైసీపీ ముఠా చంపేయడంలో రాజకీయం లేదా? కర్నూలులో తొమ్మిదేళ్ల చిన్నారిపై వైసీపీ నేతలు అత్యాచారం చేస్తే, నిందితులను అధికార పార్టీ నేతలు వెనకేసుకు వచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం



రాజకీయ కక్ష కాదా? దాడులు, దౌర్జన్యాలు, హత్యలు తప్ప నాలుగేళ్లలో జగన్ రెడ్డి బీసీలకు చేసిందేంటి? బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన చంద్రబాబు బీసీ ఉద్ధారకుడా.. రిజర్వేషన్లు కుదించి 16,800 మందికి పదవులు దూరం చేసిన జగన్ రెడ్డి బీసీ ఉద్ధారకుడా? టీడీపీ అధికారంలోకి వచ్చిన కేవలం 3 నెలల్లోనే జనగణనపై తీర్మానం చేసి కేంద్రానికి పంపితే.. 32 మంది ఎంపీలు ఉండి కూడా కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేసి ఆ తీర్మానాన్ని ఆమోదించుకోలేదో సమాధానం చెప్పగలరా? కేంద్ర ప్రాయోజిత పథకాలకు కూడా రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకుండా బీసీలకు అందే ప్రయోజనాలు, పథకాలు వారికి దూరం చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి మాత్రమే. బీసీలను భక్షిస్తున్న జగన్ రెడ్డి భజన చేయడానికి వైసీపీలోని బీసీ నేతలు సిగ్గుపడాలని కళా వెంకట్రావు దుయ్యబట్టారు.

# 1 నుండి రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు చంద్రబాబు

వెల్లడించిన మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



అనంతపురం (చైతన్యరథం): రాయలసీమలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటన ఖరారైందని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన అనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ... ఆగస్టు 1వ తేదీ నుంచి రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల సందర్శన ఉంటుందని, 3న కడప జిల్లాలో గండికోట రిజర్వాయర్ పరిశీలన తర్వాత అనంతపురం జిల్లాకు చంద్రబాబు వస్తారని తెలిపారు. 4న కళ్యాణదుర్గంలో భైరవానితిప్ప ప్రాజెక్టు, పేరూర్‌లో ఇతర ప్రాజెక్టులు పరిశీలిస్తారని తెలిపారు. రాయలసీమ భవిష్యత్‌తో సీఎం జగన్ ఆటలాడుకుంటున్నారని విమర్శించారు. కరువు జిల్లాలకు నీరు అందించే ప్రాజెక్టులను సీఎం జగన్ ఆపేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి అసమర్థత వల్ల రాయలసీమలో వేరుశనగ పంట దిగుబడి తగ్గిందని, రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులపై పరిశీలన జరుగుతుందని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయలసీమ జీవనాడి లాంటి హంద్రీనీవా వెడల్పును ఈ ప్రభుత్వం ఆపేసిందని, పది వేల క్యూసెక్కుల సామర్థ్యంతో నిర్మిస్తానని చెప్పి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. జరిగే పనులు ఆపివేసి అనంతపురం జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. జిల్లా మనవడునని చెప్పి ముఖ్యమంత్రి ప్రాజెక్టులు ఆపివేసి నయవంచనకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్మోహన్‌రెడ్డి వైఫల్యాలను ఎండగట్టేందుకే చంద్రబాబు పర్యటన చేయనున్నారని తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున పాల్గొని చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని పిలుపిచ్చారు. సాంకేతిక కారణాలు చూపించి రైతుల నోట్లో ఈ ప్రభుత్వం మట్టికొడుతుందని, జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గాలు, అవినీతిని ఎండగడతామని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

# ద్వారపూడి రోడ్డు ఎప్పటికి పూర్తి చేస్తారు?

- తోట త్రీమూర్తులకు సిగ్గుంటే రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి
- టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ధ్వజం



మండపేట (చైతన్యరథం): మండపేట ద్వారపూడి రోడ్డును మేము కాబట్టి నిర్మిస్తున్నామని ఏడాది కాలంగా గొప్పలు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు సిగ్గుందా? అని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ధ్వజమెత్తారు. అదిగో వేస్తున్నాం... ఇదిగో వేస్తున్నామంటూ ప్రజలను ఇంకెంత కాలం మభ్య పెడతారో చెప్పాలన్నారు. ఆషాడం ముందు ఆ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసి రోడ్డును తొందరగా పూర్తి చేసి ప్రజల వెతలు తీర్చాలనే ఉద్దేశంతో హడావిడిగా భూమి పూజ చేసేశామని మరోసారి అధికారికంగా అందరితో కలిపి శంఖుస్థాపన చేస్తామని పలికిన ఉత్తర కుమారుని ప్రగల్భాలు ఏమయ్యాయని ఎమ్మెల్యే వేగుళ్ల తోట త్రిమూర్తులను గట్టిగా నిలదీశారు. టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వేగుళ్ల మాట్లాడుతూ... ద్వారపూడి - మండపేట రోడ్డు నిర్మాణంలో తలెత్తిన తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ తోట త్రిమూర్తులుపై మండిపడ్డారు. ఆ రోడ్డు నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరై మూడేళ్లు అయిందన్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టి ఏడాది పూర్తైయినప్పటికి.. రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదన్నారు. నాటి నుండి నేటి వరకు ఆ రోడ్డుకు అతీగతీ లేదని, ఇప్పటి వరకు వందలాది మంది ప్రయాణికులు కాళ్ళూ చేతులూ, వెన్నుముకలు విరగ్గొట్టుకుని ఆస్పత్రుల పాలైయ్యారని అన్నారు. రోడ్డు సౌకర్యం సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా... పాలక పక్షానికి చీమ కుట్టినట్టినా లేకపోవడం బాధాకరమన్నారు. తొందరలోనే రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని లేకపోతే టీడీపీ తరపున ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని ఎమ్మెల్యే వేగుళ్ల హెచ్చరించారు. ఈ సమావేశంలో నామాల సత్యనారాయణ, చింతపల్లి రామకృష్ణ, టీడీపి టౌన్ ప్రెసిడెంట్ వుంగరాల రాంబాబు, టీఎన్టీయూసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు, టీడీపీ ఎస్సీ విభాగం నాయకుడు మందపల్లి దొరబాబు, నాయకులు మేడపాటి రవీంద్రారెడ్డి, వాకచర్ల గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ హైకోర్టులో అనితకు ఊరట

- తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశం -



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నాయకురాలు వంగలపూడి అనితకు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. తనపై అసభ్యకరమైన పోస్టింగులు పెట్టారంటూ నందిగామకు చెందిన సజ్జనరావు అనే వ్యక్తి ఇంటి ముందు అనిత నేతృత్వంలో తెలుగు మహిళలు ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వారిపై పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారు. ఈ కేసులపై అనిత హైకోర్టును ఆశ్రయించారు. కోర్టులో అనిత తరపున న్యాయవాది సతీశ్ వాదనలు వినిపించారు. వాదనలను విన్న తర్వాత హైకోర్టు పోలీసులకు కీలక ఉత్తర్వులను జారీ చేసింది. అనితపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. 41 సీఆర్పీసీ కింద నోటీసులు జారీ చేసి విచారణ జరపాలని ఆదేశాలు జారీ చేసింది.

## మహిళా అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం

- వనమాడి కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): మహిళా అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. వైసీపీ పాలనలో మహిళలపై దాడులు పెరిగిపోయాయని నాలుగేళ్ల వైసీపీ పాలనలో 30 వేల మంది మహిళలు మిస్సింగ్ కావడం బాధాకరమన్నారు. శుక్రవారం కాకినాడలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా స్థానిక 8వ డివిజన్ లో పర్యటించారు. మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కరప్రతాలు పంపిణీ చేశారు. మహిళలకు ఆర్థిక శక్తినిచ్చింది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. నాడు డ్వాక్రా గ్రూపు ద్వారా మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన చంద్రన్న... నేడు మరోసారి మహాశక్తి పథకాల ద్వారా ఆర్థిక ప్రయోజనం కల్పించనున్నారని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు మహాశక్తి పథకాలు ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్‌రెడ్డికి పరిపాలించే అర్హత లేదు



నూజివీడు (చైతన్యరథం): మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దే ఉద్దేశంతో ఎంతో అనుభవంతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టోలో మహాశక్తి పథకాన్ని రూపొందించారని నూజివీడు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తెలిపారు. నూజివీడు పట్టణంలో మహాశక్తి కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. మాట తప్పను మడమతిప్పను అంటూ 45 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి... అధికారంలోకి వచ్చిన అనంతరం మాట తప్పారన్నారు. ప్రజాసంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్‌రెడ్డికి రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 27 వార్డులోని గొడుగువారిగూడెంలో మహాశక్తి పథకాన్ని వివరిస్తూ తెలుగు మహిళలు ప్రతి ఇంటింటికి వెళ్లి ఆడపడుచులకు బొట్టు పెడుతూ పథకం విశిష్టతలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ మహిళా నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రేషన్ మాఫియా చేలరేగిపోతుంది

- మండిపడ్డ టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు -



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ మాఫియా చేలరేగిపోతుందని, వైసీపీ నాయకులు రేషన్ బియ్యాన్ని దోపిడీ చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబుపై వైసీపీ మంత్రి జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం రెడ్డి గూడెం సెంటర్‌లో మంత్రి దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బియ్యంపై ఏడాదికి రూ.9,618కోట్లు ఖర్చు పెడుతున్నాయని, ప్రజలకు ఇచ్చే సన్నబియ్యాన్ని వైసీపీకి చెందిన పలువురు పేదల నుంచి కిలో రూ.8 లకు కొనుగోలు చేసి కాకినాడ, కృష్ణపట్నం పోర్టుల ద్వారా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే జగన్ రెడ్డి అండతో రూ.54 వేల కోట్ల బియ్యాన్ని విదేశాలకు దర్జాగా తరలించిన వైసీపీ నేతలు ప్రభుత్వ ఖజానాకి ఏడాదికి 4 వేల కోట్ల నష్టం తీసుకోచ్చారని అన్నారు. మరోవైపు జగనన్న సెంటు పట్టాల పేరుతో భూములు కొనుగోలు చేసిన ప్రభుత్వం వేల కోట్ల దోపిడికి పాల్పడిందన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీలో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ చేపట్టాలన్నారు. జగనన్న ఇళ్ల పేరుతో పేదలను మోసం జగన్... నాలుగేళ్లలో ఎన్ని ఇళ్లు నిర్మించారో చెప్పాలని డిమాండ్ చేశారు.

**52 నెలల్లో సాగునీటి రంగాన్ని భ్రష్టుపట్టించారు**

వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులు అతిగతి లేకుండా పోయయని, సాగునీటి రంగాన్ని జగన్ పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. సాగునీటి రంగంపై చంద్రబాబులా ఒక్కసారైనా జగన్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగలరా? అని సవాల్ చేశారు. 52 నెలల్లో సాగునీటి రంగాన్ని ఏవిధంగా భ్రష్టుపట్టించారో ప్రజలకు స్వయంగా తెలియజేసేందుకు చంద్రబాబు క్షేత్రస్థాయి పర్యటన చేపడుతున్నారని దేవినేని వెల్లడించారు..

# వెనిగండ్ల రాము ఫోన్‌తో కదిలిన అధికార యంత్రాంగం

- ముంపుకు గురైన ప్రాంతంలో సహాయక చర్యలు ప్రారంభించిన రెవెన్యూ అధికారులు -



గుడివాడ (చైతన్యరథం): టీడీపీ నేత వెనిగండ్ల రాము నియోజకవర్గంలో ముంపుకు గురైన ప్రాంతాల్లో పర్యటించారు. శుక్రవారం నందివాడ మండలం వెన్ననపూడి గ్రామంలోని ఎస్సీ కాలనీలో చేరిన మురుగు నీటిని పరిశీలించారు. మోకాళ్ల లోతు నీళ్లలో నడుచుకుంటూ వెళ్లిన ఆయన గ్రామస్తుల సమస్యలు చూసి చెలించిపోయారు. వెంటనే మండల రెవెన్యూ అధికారులకు ఫోన్‌లో సంప్రదించి సమస్యను వివరించి... ముంపు ప్రాంతానికి వచ్చి బాధితుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాము ఫోన్ కాల్ కు స్పందించిన స్థానిక ఎమ్మార్వో రెవెన్యూ సిబ్బందితో ముంపు ప్రాంతంలో పర్యటించారు. బాధితులకు తగిన న్యాయం చేయాలని, తక్షణం నిత్యవసర సరుకులు అందజేయాలని ఎమ్మార్వోని వెనిగండ్ల రాము కోరారు. ముంపుకు గురైన బాధితులకు బియ్యం, బ్రెడ్, వంటనూనె, కందిపప్పు ఇస్తామని ఎమ్మార్వో ప్రకటించారు. బాదితులకు కూరగాయలతో పాటు మరికొన్ని నిత్యవసర సరుకులు తానే స్వయంగా పంపిణీ చేస్తానని వెనిగండ్ల రాము ప్రకటించారు. గ్రామస్తుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మూడు గంటలపాటు మురుగు నీటిలో ఉన్న ఆయన... రానున్న రోజుల్లో ముంపు సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన పలువురు వైసీపీ నేతలు

జగ్గంపేట (చైతన్యరథం): జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మల్లిపాక గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు వైసీపీకి చెందిన సుమారు 100 మంది శుక్రవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పరిపాలనపై ప్రజల్లోనూ, వైసీపీ నాయకుల్లోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్నా, పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లో అందాలన్నా అది ఒక్క టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగలనేదే నారా లోకేష్ లక్ష్యం

- నారా లోకేష్ సహకారంతో 40 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ
- శిక్షణ పొందిన "19"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం): పేదల జీవితాల్లో వెలుగులను నింపాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి తెలిపారు. స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా 19వ బ్యాచ్‌లో మంగళగిరి పట్టణం, మండలానికి చెందిన 40మంది మహిళలు 60రోజులపాటు శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరికి మంగళగిరి టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో శుక్రవారం సర్టిఫికెట్లు, ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా అరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగలనేదే లక్ష్యంగా నారా లోకేష్ ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి నారా లోకేష్ అందజేస్తున్న ఉచిత కుట్టు మిషన్లు బాగా ఉపయోగపడుతాయన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తూనే 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 'ఆడబిడ్డ నిధి' కింద నెలకు రూ.1500లు, దీపం పథకం కింద ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడంతో పాటు 'తల్లికి వందనం' పథకం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు ఏటా రూ. 20 వేలు ఆర్థిక సాయం, రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం, నిరుద్యోగులకు నెలకు రూ. 3వేలు ఆర్థిక సాయం అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆకుల జయసత్య, మంచికలపూడి వైష్ణవి, వింజమూరి ఆశాబాల, ఊట్ల దుర్గా మల్లేశ్వరి, గడ్డిపాటి అపర్ణ, అప్పల శాంతి, దామర్ల పద్మజ, యలమంచిలి పద్మజ, కానూరి నాగలక్ష్మి, యర్రంశెట్టి సునిత, కానూరి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ తక్షణమే

# లోకేశ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## - లేకుంటే ఆయన ఇంటిని ముట్టడించి బుద్ధి చెబుతాం -

**- టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండీ రాకేశ్ హెచ్చరిక**



ఒంగోలు (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై అనుచిత విమర్శలు చేసిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్ తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండీ రాకేశ్ డిమాండ్ చేశారు. ఒంగోలులో యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర ప్రదేశంలో శుక్రవారం రాకేశ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాదయాత్రలో లోకేశ్ అన్నివర్గాలతో మమేకమవుతూ ముందుకు సాగుతున్నారన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రుల అవినీతిని ఆధారాలతో సహా బట్ట బయలు చేస్తున్నారు. ఆ క్రమంలో లోకేశ్‌పై, టీడీపీపై వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ అనుచిత విమర్శలు, నిరాధార ఆరోపణలు చేశారు. పవర్ లేని పదవుల్లో ఉన్న అలాంటి వ్యక్తులు ఊరికే గుడ్డలు చించుకుంటూ, తొడలు కొట్టినంత మాత్రాన టీడీపీ వైశ్యులకు చేసిన మేలు మరుగున పడిపోదు. సదరు ఛైర్మన్ గానీ, ముఖ్యమంత్రి, మంత్రులు గానీ ఈ నాలుగేళ్ల లో ఆర్య వైశ్యులకు ఏంచేశారో సమాధానం చెప్పగలరా? వైసీపీ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు అందించిన సంక్షేమంపై వాస్తవాలతో శ్వేతపత్రం విడుదలచేసే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రికి ఉందా అని రాకేశ్ ప్రశ్నించారు.

టీడీపీ హయాంలో ఆర్యవైశ్యులకు లభించిన పదవులు.. అందిన సంక్షేమం విభజన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఆర్యవైశ్యులకు 7 ఎమ్మెల్యే సీట్లు కేటాయించిందని రాకేశ్ చెప్పారు. ప్రకాశం జిల్లాలో శిద్ధారాఘవరావు, అన్నా రాంబాబుకి సీట్లు ఇచ్చింది. ఎన్నికల్లో ఓడిపోయిన టీ.జీ.వెంకటేశ్ ను తెలుగుదేశం పార్టీ రాజ్యసభకు పంపింది. శిద్దా రాఘవరావుకి తర్వాత ఎమ్మెల్సీ ఇచ్చారు. వీరితో పాటు, 9 మున్సిపల్ ఛైర్మన్ స్థానాలు, వైస్ ఛైర్మన్లు, 6 రాష్ట్రస్థాయి ఛైర్మన్ పదవులు, లెక్కకు మిక్కిలి కార్పొరేషన్ స్థానాలు కట్టబెట్టింది. 126 మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చింది. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా 6,276 మంది ఆర్యవైశ్యులకు వివిధ పదవులు కట్టబెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది. టీడీపీ ఆర్యవైశ్యులకు కట్టబెట్టిన పదవులు, వారికి అందించిన సంక్షేమంపై బహిరంగ చర్చకు వచ్చే దమ్ము, ధైర్యం రాష్ట్రవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్‌కు ఉన్నాయా? 2019 నుంచి అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఆర్యవైశు ్యలకు అండగా నిలవడం కాదుకదా.. దారుణంగా వారిపై వేధింపులకు పాల్పడింది. అసలు ఈ ప్రభుత్వంలో రాష్ట్రవాణిజ్య విభాగం అధ్యక్షులెవరో తెలియనిపరిస్థితి. ఆర్యవైశ్యులపై ప్రకాశం జిల్లాలో ఒక్కో నియోజకవర్గంలో రెండు, మూడు దాడులు జరిగాయి. ఆర్యవైశ్య నేత సుబ్బారావుని ఎంతలా హింసించారో రాష్ట్రమంతా చూసింది. వీటన్నింటిపై వైశ్యకార్పొరేషన్ ఛైర్మన్ ఏం సమాధానం చెబుతాడు? రాష్ట్రంలో ఆర్యవైశ్యులపై దాడులు జరుగుతుంటే, ఏనాడూ నోరు తెరవనివాళ్లు, నేడు సిగ్గులేకుండా లోకేశ్ పై విమర్శలు చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం ఆర్యవైశ్య వాసవీసత్ర సముదాయం.. ఆర్యవైశ్య మహాసభ భవనాల నిర్మాణాలకు రూ.60లక్షల స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇచ్చింది. వైసీపీ ప్రభుత్వం జీవోనెం-24 4 ద్వారా రూ.47.62 లక్షల మినహాయింపు ఇచ్చింది. ఆ మినహాయింపు సొమ్ము అసలు ఆర్యవైశ్య సంఘానికి చేరిందో లేదో కూడా తెలియదు. చివరకు ఆర్య వైశ్యులు చందాలేసుకొని కట్టుకున్న భవనాల్ని కూడా ఈ ప్రభుత్వం కూల్చేసిందని రాకేశ్ అన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఎప్పుడు ఏర్పాటైందో తెలియని వ్యక్తి దానికి ఛైర్మన్... కార్పొరేషన్ ఎప్పుడు ఏర్పడిందో ఇప్పుడున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ ప్రసాద్‌కు తెలియదని అర్థమైంది. జగన్మోహన్ రెడ్డి మాటిచ్చాడు...నిలబెట్టుకున్నాడనే మందమతులకు వాస్తవాలు తెలిసినట్టు లేదు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ను టీడీపీ ప్రభుత్వం 14-09-2018న ఏర్పాటుచేసింది. దానికి సంబంధించిన జీవో కూడా ఉంది. నంద్యాల ఉపఎన్నికలో హామీ ఇచ్చిన చంద్రబాబు దానిప్రకారం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుచేశారు. ఒక ఛైర్మన్, ఐదుగురు డైరెక్టర్లు, ఏడుగురు సిబ్బందితో రూ.30కోట్ల నిధులుకేటాయించి చంద్రబాబు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుచేశారు. 2014 ఎన్నికల్లో వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని టీడీపీ చెప్పలేదు. టీడీపీప్రభుత్వంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ పేద ఆర్యవైశ్యులకు అన్ని విధాలా అండగా నిలిచిందని రాకేశ్ అన్నారు.

మూడున్నరేళ్లుగా ఈ ప్రభుత్వంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్న వ్యక్తి, ఒక్క డైరెక్టర్ ను, సిబ్బందిని నియమించలేకపోయారు. అదీ ఆయన పనితనం. ఛైర్మన్ హోదాలో ఎంతమంది ఆర్యవైశ్య పేదలకు ఎంతమొత్తం ఆర్థికసహాయం అందించారో కూడా తెలియదు. పవర్ లేని ఆర్యవైశ్య కార్పొరేషన్ మాటల్ని పట్టించు కోవాల్సిన అవసరంలేదు. ఆర్య వైశ్యులకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా సముచిత స్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీనే. వైసీపీగానీ, జగన్ గానీ ఆర్యవైశ్యులకు చేసింది ఏమీ లేదు? ఈ ప్రభుత్వం వచ్చాక దారుణంగా నలుగురు ఆర్యవైశ్య నేతల్ని దారుణంగా చంపించింది. ప్రశాంతంగా వ్యాపారంచేసుకునే వారి జీవితాల్ని రోడ్డున పడేసింది. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ తక్షణమే లోకేశ్‌కు బహిరంగక్షమాపణలు చెప్పాలి. లేకుంటే టీడీపీ వాణిజ్య విభాగం ఆయన ఇంటిని ముట్టడించి, ఆయనకు బుద్ధి చెబుతుందని రాకేశ్ హెచ్చరించారు.

# టీడీపీ గెలుపులో ఎన్ ఆర్ ఐల పాత్ర కీలకం

**టీడీపీ యూకే కౌన్సిల్ ఆధ్వర్యంలో మేధోమథన సదస్సు -**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం అధిపతి రవి వేమూరి -**



లండన్ (చైతన్యరథం): రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపులో ఎన్ఆర్ఐలు కీలకపాత్ర పోషించాలని, చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం అధిపతి రవి వేమూరి వ్యాఖ్యానించారు. చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రిని చేయటంలో ఎన్ఆర్ఐల పాత్ర, టీడీపీ యూకే కౌన్సిల్ ఆధ్వర్యంలో లండన్ వేదికగా జరిగిన మేధోమథన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూకే వ్యాప్తంగా ఉన్న ఎన్ఆర్ఐ టీడీపీ కార్యవర్గ సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు. ఈ సందర్భంగా రవి వేమూరి భవిష్యత్తు కార్యాచరణపై శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ... ఇచ్చిన పవర్ ప్రజెంటేషన్ విశేషంగా ఆకట్టుకుంది. టీడీపీకి ఎన్ ఆర్ ఐలకి అవినాభావ సంబంధం ఉందన్న ఆయన... పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఎన్ ఆర్ ఐలకు పెద్దపీట వేయటం జరిగిందన్నారు. పార్టీ మేనిఫెస్టోలో ఎన్ఆర్ఐల హక్కులు, వారి ఆస్తుల సంరక్షణకు అవసరమైన ప్రణాళికలు పొందుపరుస్తూ ఎన్ఆర్ఐ చట్టాలకు మరింత పదును పెట్టేలా కృషి చేస్తామని రవి పేర్కొన్నారు. చంద్రన్న నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి ఎన్ఆర్ఐలు కృషి చేయాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీ పటిష్ఠతకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమం ఎన్ ఆర్ ఐ యూకే టీడీపీ అధ్యక్షుడు వేణు మాధవ్ పోపూరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో గుంటుపల్లి రామారావు, యూకే టీడీపీ కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి జయకుమార్, ప్రసన్న నాదెండ్ల , చక్రి మొవ్వ , శ్రీకిరణ్ పరుచూరి , పాలడుగు శ్రీనివాస్ , నరేష్ మలినేని, నవీన్ జవ్వాడి, అమర్ మన్నే ,రామకృష్ణ రిమ్మలపూడి, శివరాం కూరపాటి,అనిల్ పచ్చా , శ్రీధర్ నారా, శ్రీపతి సరిపూడి, నాగ్ దివి, వినయ్ కామినేని, రవికాంత్ కోనేరు, శ్రీధర్ బెల్లం, హనుమంత్ రావు మరియు యూకే తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**- మాజీ ఎమ్మెల్యే రమేశ్ కుమార్ రెడ్డి**



రాయచోటి (చైతన్యరథం) రాష్ట్ర అభివృద్ధి, పేదరిక నిర్మూలన, సంక్షేమ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేశ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని కొత్తపేట రామాపురంలో మన రాష్ట్రానికి చంద్రబాబు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధికి అడ్రస్ లేదని, సంక్షేమ కార్యక్రమాలన్నీ రద్దు చేసి పేద ప్రజలను పాతాళానికి తొక్కేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, మినీ ఎన్నికల మేనిఫెస్టో చూసి వైసీపీ ప్రభుత్వానికి భయం పుట్టుకొచ్చిందన్నారు. రాష్ట్రంలో రోడ్లు, డ్రైనేజీలు, చెక్‌డ్యాంలు, చెరువులు, ప్రాజెక్టులపై దృష్టి పెట్టకుండా బటన్ నొక్కుతూ ఎన్నికల మేనిఫెస్టో 98 శాతం పూర్తి చేశామని చెప్పుకుంటూ పోతున్నారే తప్ప చేసింది శూన్యమన్నారు.

విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు, ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్త పన్ను, రిజిస్ట్రేషన్‌ల పెంపు తదితర అంశాలు ప్రజలకు వివరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటూ, మహిళలకు మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదర్‌వలి, టీడీపీ నేతలు మస్తాన్, కొట్టే చలపతి, మహబూబ్ అలీఖాన్, ఇలియాజ్, సర్దార్‌అలీఖాన్, రూరల్ క్లస్టర్ ఇన్‌చార్జి మాధవరం రమణారెడ్డి, సయ్యద్‌ఖాన్, హాజీ, ఫజిల్, ఆబీద్, క్లస్టర్ ఇన్‌చార్జి రామకృష్ణగౌడ్, సహదేవరెడ్డి, నసిరుద్దీన్, షేక్. ఇస్మాయిల్, అఫ్జల్, సాయిప్రముఖ్, మన్సూర్, ముబారక్, శివరాం, శబరీశ్, మహేంద్రనాయుడు, వెంకట్రామిరెడ్డి, షబ్బీర్, శివారెడ్డి, గన్‌మెన్ రాజు పాల్గొన్నారు.

# రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి

**- మండిపడ్డ కడప టీడీపీ నేత ఆర్ . శ్రీనివాస్ రెడ్డి -**



కడప (చైతన్యరథం): రాయలసీమ ప్రాజెక్టులను సీఎం జగన్మోహన్‌రెడ్డి గాలికొదిలేశారని, నాలుగున్నరేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులకు అరకొరగా నిధులు కేటాయించడమే తప్ప... సాధించింది శూన్యమని కడప జిల్లా టీడీపీ అర్. శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాంలో 12 వేలకోట్లు ప్రాజెక్టులకు కేటాయించిన ఘనత టీడీపీది అని, ప్రస్తుత ప్రభుత్వం కేటాయించింది 2 వేల కోట్లు మాత్రమేనన్నారు. ఇందులో ఎక్కువ భాగం భూసేకరణకు కేటాయించడం జరిగిందని, గత ప్రభుత్వం నీరు చెట్టు క్రింద 8 వేల కోట్లు ఖర్చు పెట్టిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నీరు ప్రగతి వల్లే కొంత మేరకు భూగర్భ జలాలు పెరిగాయని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టు అటకెక్కిందన్నారు. గండికోట ప్రాజెక్టు లో నీరున్నా రైతులు వాడుకునే పరిస్థితి లేదని, మైక్రో ఇరిగేషన్ పనులు పూర్తి అయితే రైతులకు నీరు అందుతుందన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికి ఇప్పటి వరకు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆగిపోయిన ప్రాజెక్టులను పూర్తి చేస్తామని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# మందు బాబులను తాకట్టు పెట్టి అప్పులు తెస్తున్న ఘనుడు జగన్

మద్యంతో ప్రజల జీవితాలు,ఆరోగ్యం నాశనం అవుతున్నాయని పాదయాత్రలో గుండెలు బాదుకొని, ప్రజల పట్ల మొసలి కన్నీరు కార్చిప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ నేడు అదే మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెస్తున్న ఘనుడు జగన్ రెడ్డి. నవరత్నాల్లో దశల వారీ మద్య నిషేధం హామీ ప్రధాన మైనది.దశల వారీ మద్యనిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి మద్యం ఆదాయమే దిక్కు అయింది. మద్యం పై వచ్చే ఆదాయం మాకొద్దు దశల వారీ మద్య నిషేదమే మా లక్ష్యం అంటూ జగన్ చెప్పిన మాటలు ప్రజలు ఒక సారి గుర్తు చేసుకోవాలి. అధికారం ఇస్తే అంచె లంచెలుగా మద్యానిషేదం అమలు చేస్తామని మెని పెస్టోలో పెట్టారు. మా మెనిపెస్టో బైబిల్, కురాన్ తో సమానం అన్నారు. మద్య నిషేదం అమలుచేసిన తరువాతనే 2024ఎన్నికల్లో ఓట్లు అడుగుతాను అన్నారు. మద్యం షాపులను క్రమపద్ధతిలో తగ్గిస్తామని, కొంతకాలానికి పూర్తిగా నిషేదిస్తామని, మద్య పానంతో ఇబ్బంది పడుతున్న నా అక్క చెల్లెళ్ల కన్నీళ్లు తుడుస్తానని బులిపించిన జగన్ నేడు అదాయం కొరకు ప్రజలతో కడుపారా మద్యం తాగించి ఆదాయం పోగేసుకొంటున్నారు. స్టార్ హెూటళ్లలో తప్ప మందు ఎక్కడా అందుబాటులో వుండదని వూదర కొట్టిన జగన్ నేడు ప్రస్తుత ప్రజలు తాగే మద్యమే కాదు,భవిష్యత్ లో తాగబోయే మద్యం ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి వేల కోట్లు అప్పు చేస్తున్నారు అంటే వైసీపీ ప్రభుత్వం ఎంత బరితెగించిందో అర్థం అవుతుంది.మద్యంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్నా పర్వాలేదు తనకు అప్పులే ముఖ్యమన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఈ అప్పులు రాజ్యాంగ విరుద్ధమని,ఇది పద్దతి కాదు అని కేంద్రం, రిజర్వు బ్యాంకు వ్యతిరేకిస్తున్నా జగన్ ప్రభుత్వం పట్టించుకోకుండా రూ.వేల కోట్లు అప్పులు తెస్తూనే వున్నారు. ఇందు కోసం ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులు అన్వేషిస్తున్నారు. మద్యం అదాయాన్ని విపరీతంగా పెంచారు. మద్యం అదాయం ద్వారా 2020-2021 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మద్యం ద్వారా రూ.20వేల కోట్ల ఆదాయం రాగా, 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.25 వేల ఆదాయం పెరిగింది. దీనిని 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.30 వేలకోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. పెరిగిన ఆదాయాన్ని కార్పొరేషన్లకు మళ్లిస్తున్నారు. లిక్కర్‌పై వ్యాట్ రూపంలో వచ్చే ఆదాయాన్ని తగ్గించు కొని ఆ మొత్తాన్ని ఇతర రూపాల్లో వసూలు చేసుకొనే అధికారం కార్పొరేషన్‌కి కల్పించింది. ఆ రాబడిని చూపించి వేలకోట్లు అప్పులు తెస్తున్నారు. మద్యంపై వచ్చే ఆదాయాన్ని 25ఏళ్ల పాటు తాకట్టు పెట్టి అప్పులు తెవడం దారుణం. అంటే మందు బాబులు మందు తాగుతూనే ఉండాలి. వారి తాగుడుపై ఆ కార్పొరేషన్లకు రాబడి వస్తూనే ఉండాలి. ఇప్పటికే ఈ విధంగా రూ 38 వేల కోట్ల మేర అప్పులు తేగా మరో రూ 12 వేల కోట్ల అప్పులు తీసుకొనేందుకు వీలుగా ప్రభుత్వం బెవరేజస్ కార్పొరేషన్‌కు మళ్ళీ గ్యారంటీలు ఇస్తూ కొత్తగా ఉత్తర్వులు ఇచ్చింది. అందులో రూ 5000 కోట్లు ఆగస్టులో అప్పుతెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నది ప్రభుత్వం. ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ ద్వారా రూ.11,850 కోట్ల ఋణం తీసుకొనేందుకు వీలుగా గ్యారంటీ ఇస్తూ ఈ మేరకు 345 జీవో జారీ చేసింది ప్రభుత్వం. ఏపీఎస్ డీసి తరహాలో అప్పులు తేవడం తప్పని,కేంద్ర ఆర్థిక శాఖ ఇది రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమని చెప్పింది. అంధ్రప్రదేశ్ కార్పొరేషన్లకు రుణాలు ఇచ్చే టప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని బ్యాంకులను హెచ్చరించింది కేంద్ర ప్రభుత్వం. మద్యం ఆదాయం ద్వారా రూ.50,000వేల కోట్లు అప్పులు తెస్తున్నది జగన్ ప్రభుత్వం. రాజ్యాంగంలోని 47వ అధికరణ ప్రకారం ప్రజల జీవన ప్రమాణాలు పెంచాల్సిన ప్రభుత్వం ఆదాయం పెంచుకోవడానికి మద్యం అమ్మకాలు పెంచడం సిగ్గుచేటు.పచ్చని సంసారాలను గుల్ల చేస్తూ అంతు లేని అదాయం పోగేసుకోవడానికి ప్రయత్నం చేస్తుంది ప్రభుత్వం. భవిష్యత్‌లో వచ్చే అధాయం చూపి మందుబాబులను తాకట్టు పెట్టి అప్పులు చేస్తున్న ఘనత జగన్ ప్రభుత్వానిదే. సంపద సృష్టించడం చేతకాక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఆ అప్పులు తీర్చేందుకు మద్యం షాపులు,మద్యం ధరలు,మద్యం అమ్మకాలు పెంచి అదాయాన్ని కళ్ల కద్దుకుంటున్నారు. మద్యం పై వచ్చే ఆదాయం మాకొద్దు.దశల వారీ మద్యనిషేదమే మా లక్ష్యం అంటు బులిపించిన వారు అక్కర లేదన్న అదాయంతోనే ఖజానా నింపు కొంటున్నారు. మద్యం అమ్మకాలు పెంచి పేదల రక్తాన్ని కాసులుగా పిండి బూటకపు సంక్షేమంతో బురిడీ కొట్టిస్తు బడుగు జీవుల బలహీనతను సొమ్ము చేసు కొంటున్నారు.

మద్యం విక్రయాలను భారీగా పెంచింది జగన్ ప్రభుత్వం. గత తెలుగుదేశం ప్రభుత్వం రోజుకు సగటున రూ.50 కోట్ల మద్యం అమ్మగా జగన్ రెడ్డి ప్రభుత్వంలో రోజుకు సగటున మద్యం అమ్మకాలు రూ.80 కోట్లకు పెంచింది.నెలకు దాదాపు రూ.2300 కోట్ల మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం. మొత్తం ఈ నాలుగున్నరేళ్ళలో రాష్ట్రంలో 1,01,599కోట్ల విలువైన మద్యం అమ్మినట్లు సమాచారం. రోజువారీ అమ్మకాల్లో సుమారు రూ.60కోట్ల మద్యం షాపుల్లో, మరో రూ.20కోట్ల విలువైన మద్యం బార్లలో విక్రయిస్తున్నారు. మేము బటన్లు నొక్కుతున్నాం, నేరుగా ప్రజల ఖాతాల్లో నగదు వేస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం అందులో దాదాపు మూడో వంతు డబ్బులు పేదలతో కడుపారా మద్యం తాగించి వారి ఇల్లు గుల్ల చేసి గుంజుకొన్న డబ్బులే తప్ప జగన్ జేబులోనుంచి ఇచ్చిన డబ్బులు కావని ప్రజలు తెలుసుకోవాలి. గత నాలుగేళ్లలో ఇప్పటి వరకూ సుమారు రూ.3 లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లో జమ చేశామని జగన్ చెబుతున్నారు.కానీ 2019-20 నుంచి ఇప్పటి వరకూ మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి రూ.86,722 కోట్ల అదాయం వచ్చినట్లు సమాచారం. ప్రభుత్వం సంక్షేమ పథకాలకు చేస్తున్న ఖర్చులో దాదాపు మూడో వంతు మద్యం అమ్మకాల ద్వారా వస్తున్నదే అని ప్రజలు అర్థం చేసుకోవాలి. తెలుగుదేశం ప్రభుత్వంలో ఒక క్వార్టర్ మందు మీడియం రకం రూ.80 నుంచి రూ.100 ఉండేది. కానీ జగన్ రెడ్డి ప్రభుత్వం మద్యం ధర భారీగా పెంచడంతో క్వార్టర్ మద్యం ధర రూ.200 కు చేరింది. మందుకు అలవాటు వున్న కూలీలు గతంలో తమ సంపాదనలో పావు వంతు ఖర్చు చేస్తే, ఇప్పుడు 50 శాతం వరకూ ఖర్చుచేస్తున్నారు. రోజంతా కష్టపడి సంపాదించిందంతా మందుకే తగలేస్తున్నారని ఇంట్లో మహిళలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. మేం అధికారంలోకి వస్తే దశలవారీగా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తాం. స్టార్ హెూటళ్లలోతప్ప ఎక్కడా మద్యం దొరక్కకుండా చేస్తాం. అక్కచెల్లెమ్మల కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న మధ్యాన్ని లేదు. లేకుండా చేస్తాం అంటూ ఎన్నికల ముందు బులిపించారు జగన్. ఆయన రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా మద్యపాన నిషేధం హామీని ప్రస్తావించని సభ లేదు. జగన్ అధికారంలోకి రావడానికి మద్య నిషేధ హామీ ప్రధాన మైనది.జగన్ మాటలు నమ్మిన మహిళలు పెద్దఎత్తున జగన్ పార్టీకి ఓట్లేశారు. కానీ అధికారంలోకి రాగానే జగన్ ప్రభుత్వం మద్యపాన నిషేధం హామీకి తూట్లు పొడిచింది. మద్యం అమ్మకాలను స్వయంగా ప్రభుత్వమే అమ్ముతోంది. నిషేధం హామీ సంగతి దేవుడెరుగు భారీగా మద్యం రేట్లు పెంచి పేదలను పీల్చి పిప్పి చేస్తూ అదాయం పెంచుకొని ఆ అదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారు.మద్య నిషేధంపై జగన్ నయ వంచనకు పాల్పడారు. రాష్ట్ర ఆదాయం పెంచేందుకు మందు బాబులే దిక్కు అయ్యారు. దశల వారీ మద్య నిషేదం హామీ కూడా దగా పథకంలో చేరింది.

## వినుకొండలో 200 మంది టీడీపీ కార్యకర్తలపై కేసులు నమోదు

### వైసీపీ ఎమ్మెల్యే బొల్లా కారుపై దాడి చేశారంటూ ఫిర్యాదు

వినుకొండ(చైతన్యరథం): పల్నాడు జిల్లా వినుకొండలో తెలుగుదేశం-వైసీపీ మధ్య జరగిన ఘర్షణలో దాదాపు 200 మంది తెలుగుదేశం కార్యకర్తలపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కారుపై దాడి చేయడం సహా.. డోరు తెరిచి ఆయనపై దాడి చేయబోయారంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వినుకొండ పట్టణ పోలీసులు కేసులు నమోదు చేశారు. గురువారం పల్నాడు జిల్లా వినుకొండను రణరంగంగా మార్చింది. ఓపక్క అధికార పార్టీ కార్యకర్తలు, మరోవైపు ప్రతిపక్ష శ్రేణులు.. పెద్ద ఎత్తున మోహరించి గొడవ పడటంతో స్థానిక ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో రెండు గంటలపాటు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. చివరికి పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపే వరకు వెళ్లడం పరిస్థితి తీవ్రతను చాటి చెబుతోంది. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఈ మొత్తం గొడవకు కేంద్ర బిందువుగా మారారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న టీడీపీ శ్రేణుల ర్యాలీలోకి చొచ్చుకొచ్చిన ఎమ్మెల్యే.. ఆయన వాహనాలకు దారి ఇచ్చినా వెళ్లకుండా ఘటనాస్థలిలోనే ఉండి ప్రతిపక్ష కార్యకర్తలను రెచ్చగొట్టారు. ఈ ఘర్షణలో అయిదుగురు టీడీపీ కార్యకర్తలు గాయపడ్డారు. గొడవను నివారించడంలో ఉదాసీనంగా వ్యవహరించిన పోలీసులు.. చివరకు టీడీపీ శ్రేణులపై లాఠీఛార్జి చేసి వారిని చెదరగొట్టడానికే పరిమితం కావడం విమర్శలకు దారి తీసింది.

## పరిశోధన సమాచార కమిటీ నియామకం

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పరిశోధన మరియు సమాచార కమిటీని నియమించడం జరిగిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కమిటీకి సభ్యులుగా యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, గురజాల మాల్యాద్రి, వేపాడ చిరంజీవి రావు, జివి రెడ్డి, ఎన్ విజయ్ కుమార్, వీరంకి వెంకట గురుమూర్తి, అంకయ్య చౌదరి, గాజుల ఆదెన్న, తోపూరి గంగాధర్‌లను నియమించడం జరిగిందని అచ్చెన్నాయుడు తన ప్రకటనలో పేర్కొన్నారు.

## పటిష్టంగా ఓటర్ వెరిఫికేషన్

### - మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య -



అమరావతి (చైతన్యరథం): విజయవాద 42వ డివిజన్ పరిధిలోని రైతు బజార్ రోడ్డుకు 46 నెంబర్ పోలింగ్ బూత్‌లో, బిఎల్ఓ చంద్రికతో కలిసి ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య పాల్గొన్నారు. 46వ బూత్ ఇన్‌ఛార్జ్ బోయపాటి శ్రీనివాస్, 43వ బూత్ ఇన్ ఛార్జ్ పోతల శ్రీనివాస్, 42వ డివిజన్ పరిధిలోని ప్రతి బూతులో ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు అండతో ప్రతి బూత్‌లో 50 నుంచి 100 ఓట్లు వరకు దొంగ ఓట్లు నమోదుకు శ్రీకారం చుట్టారని ఆరోపించారు. బిఎల్వోలు కూడా సహకరించి ప్రతి బూతులోని ఓటరుని వెరిఫికేషన్ పటిష్టంగా చేపట్టారు.



## సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి

### - ధర్మవరంలో ఇంటింటికి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన పరిటాల శ్రీరామ్

ధర్మవరం (చైతన్యరథం): టీడీపీ మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, టీడీపీతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం, మల్లేపల్లి పంచాయతీలోని ఆకుతోటపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన... ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాశక్తి ప్రచార రథం ప్రారంభించిన పాశిం సునీల్

### - మహిళాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం -

గూడూరు (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిపాలించడంలో పూర్తిగా విఫలమైందని, ఈ ప్రభుత్వంలో ఎక్కడ కూడా అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవని నియోజకవర్గ టీడీపీ నేత పాశిం సునీల్ కుమార్ అన్నారు. గత నాలుగేళ్లలో రాష్ట్రంలో 30వేల మంది మహిళలు అదృశ్యమైయారంటే పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో అర్థం చేసుకోవాలన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాశక్తి చైతన్యరథ ప్రచార వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలో మహిళలపై రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, నిత్యం ఏదోక చోట అత్యాచారాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. మహిళా సంక్షేమానికి టీడీపీ మొదటి నుంచి పెద్దపీట వేసిందని, మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం జరిగిందన్నారు. నాడు డ్వాక్రా పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించిన టీడీపీ... నేడు మరోసారి మహాశక్తి ద్వారా



ఆర్థికంగా శక్తిగా ఎదిగేందుకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాశక్తితో మహిళా శక్తిగా తీర్చిదిద్దేది తెలుగుదేశం పార్టీనే

- బండారు సత్యానందరావు
- వానపల్లిలో మహాశక్తి చైతన్య యాత్ర ప్రారంభం...



కొత్తపేట (చైతన్యరథం): భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలలో భాగంగా మహాశక్తి చైతన్య యాత్ర ప్రచార కార్యక్రమాన్ని కొత్తపేట మండం వానపల్లి గ్రామ దేవత పల్లాలమ్మ గుడి వద్ద ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు సత్యానంద రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా సత్యానంద రావు మాట్లాడుతూ.. కట్టెల పొయ్యితో ఆడపడుచుల కంట కన్నీరు రాకూడదనే నాడు దీపం పథకం ప్రారంభించి ప్రతీ ఇంట్లో చంద్రబాబునాయుడు వెలుగులు నింపారని అన్నారు. డ్వాక్రా ద్వారా మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దిన ఘనత నారా చంద్రబాబునాయుడుదే అని సత్యానందరావు తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు రిజర్వేషన్లు, పురుషులు తో సమంగా ఆస్తి హక్కు కలిగించింది తెలుగుదేశం పార్టీయేనని సత్యానందరావు అన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాలను వివరించారు.

మహాశక్తి పథకం కింద...ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన మహిళలు నెలకు రూ.1500 -ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు.,తల్లికి వందనం పథకం కింద ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు..దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం..మహిళలకు ఉచిత ప్రయాణం వివరాలను ఆయన వెల్లడించారు. అనంతరం తెలుగు మహిళల అద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వానపల్లి రామకృష్ణపురం,సత్యానందపురం తదితర ప్రాంతాల్లో పార్టీ మహిళా నేతలతో కలిసి ప్రజలు కలుసుకొని పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళలు, మహిళ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ల పై వాలంటీర్ల పెత్తనం తగదు

- మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు



మామిడికుదురు (చైతన్యరథం): ప్రజా క్షేత్రంలో గెలుపొందిన సర్పంచ్‌ల పై వాలంటీర్ల పెత్తనం తగదని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మామిడికుదురులో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావులు పాల్గొనగా నియోజకవర్గ మహిళా నాయకురాళ్లతో ఇంటి ఇంటికి తిరుగుతూ మహాశక్తి కరపత్రాలను పంచుతూ వైస్సార్సీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వాలంటీర్లు మితిమీరి ప్రవర్తిస్తున్నారని, మహిళా సర్పంచ్‌లపై వాలంటీర్లు దౌర్జన్యాలకు దిగుతున్నారని ఇటువంటి దుర్మార్గపు వ్యవస్థను వైస్సార్సీపీ ప్రభుత్వం తెచ్చి గ్రామాలలో భయానక పరిస్థితులను తెచ్చారని ఆరోపించారు.

ఇటీవల పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థ పై చేసిన వ్యాఖ్యల పై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టె ప్రయత్నం చేస్తుందని, ఆంధ్రప్రదేశ్‌లో 30 వేల మంది ఆడబిడ్డలు మాయమయ్యారని స్వయంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై కేసు పెట్టె సత్తా ఈ వైస్సార్సీపీ ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ జగన్మోహన్ రెడ్డికి ఏజెంట్‌గా పని చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో ప్రతీ విషయంలోను గ్రామ వాలంటీర్ల పెత్తనం పెరిగిపోయి గ్రామాలలో ప్రజలకు స్వాతంత్ర్యం లేకుండ పోయిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, మీ బిడ్డల భవిష్యత్తు కోసం ఆరు మాసాలు కష్టపడి పనిచెయ్యాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగెన భూదేవి, కాంగ్రేగుల భవానీ లావణ్య, బందెల పద్మ, మట్టపర్తి లక్ష్మి, కందికట్ల నిర్మలకుమారి, సర్పంచ్ చెల్లుబోయిన హెలీనా, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ సహకారంతో..

# ఉచిత వైద్య సేవలు

- యర్రబాలెం గ్రామంలో 100 మందికి పైగా వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన సొంత నిధులతో సంజీవని ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య రథం ద్వారా నియోజక వర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. శుక్రవారం మంగళగిరి మండలం, యర్రబాలెం గ్రామం రామాలయం వద్ద అరోగ్య రథం ఉంచి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. సంజీవని ఆరోగ్యరథం ద్వారా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. గ్రామంలో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నటువంటి 100 మందికి పైగా వైద్య బృందంనే అందరికీ పరీక్షలు చేసి సరిపడా మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఇంజక్షన్లు చేశారు. కాగా ఈ ఉచిత వైద్య శిబిరంలో రక్త పరీక్షలతో పాటు ఈసీజీ కూడా తీశారు. పలువురికి ఆరోగ్యం పట్ల సరియైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చికిత్స పొందిన వారు మాట్లాడుతూ... వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందచేస్తున్నందుకు, తమ ఆరోగ్యం పట్ల శ్రద్ద కనబరుస్తునందుకు నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి అకుల జయసత్య మాట్లాడుతూ... గ్రామంలో ప్రతినెలా ఆరోగ్య రథం ద్వారా పేదలు, మధ్య తరగతి ప్రజలు హాస్పిటల్లో ఫీజులు కట్టలేని వారికి నారా లోకేష్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన కాన్సర్ నిర్ధారణ పరీక్షలకు కూడా గ్రామం నుండి పెద్ద ఎత్తున పరీక్షలు చేయించుకున్నారని ఈ సందర్భంగా తెలిపారు. యువగళం పాదయాత్రలో ఉన్న లోకేష్...



మంగళగిరిలో సంక్షేమ కార్యక్రమాలు అమలు, ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలో అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు.

## వరద ముంపు ప్రాంతాల్లో పర్యటన

- బాధిత కుటుంబాలు సహాయం కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూపులు
- టీడీపీ నేతలతో కలిసి తంగిరాల సౌమ్య





నందిగామ (చైతన్యరథం) : వరద ముంపు ప్రాంతాలలో బాధితులు, బాధిత కుటుంబాలు సహాయం కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం నాడు ఉదయం నందిగామ పట్టణం పలు వార్డులలో ముంపుకు గురైన ప్రాంతాలను మరియు నందిగామ టౌన్ (1,7,8) వార్డులలో మరియు నందిగామ మండలం అంబారుపేట,ఐతవరం హైవే ప్రాంతాన్ని స్థానిక తెదేపా నేతలతో కలిసి, తంగిరాల సౌమ్య పర్యటించారు. ఆమె మాట్లాడుతూ..గతంలో 2005లో ఇటువంటి వరద ప్రవాహ ఉధృతిని చూశామని, మళ్లీ అంతటి వరద ప్రవాహం ఈ సంవత్సరం చూస్తున్నామని ఆమె అన్నారు. వరద బాధితులు సహాయార్థం ఎటు వెళ్లలేక వరద ముంపులో, నీటి ముంపు ప్రాంతాలలో నానుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. అధికారులు అప్రమత్తమై ఎక్కడికక్కడ సహాయక చర్యలు ముమ్మరం చేయాలి. పార్టీలకు అతీతంగా, స్వచ్ఛంద సంస్థలు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి వరద ముంపు బాధితులను ఆదుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వరద ముంపు ప్రాంత బాధితుల సహాయార్థం వారికి తగిన ఎక్స్ గ్రేషియా ప్రకటించి బాధితులను వెంటనే ఆదుకోవాలని కోరారు. ముంపుకు గురైన పంట పొలాలకు కూడా పంట నష్టపరిహారం అందించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. వరద బాధితులకు దగ్గరుండి భోజన ఏర్పాట్లను తంగిరాల సౌమ్య పర్యవేక్షించారు.

## సీమ సమస్యలను పరిష్కరించేందుకే 'మిషన్ రాయలసీమ'



తిరుపతి (చైతన్యరథం): రాయలసీమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, సీమను అభివృద్ధి బాట పట్టించేందుకు హామీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా విడుదల చేసిన ప్రణాళికే "మిషన్ రాయలసీమ" ప్రోగ్రాం. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆర్టీసీ బస్టాండ్ లో.. టీ దుకాణం యందు, ఆటో యూనియన్ ఆటో సంఘాలు యూనియన్ సంఘాలకు చేరువయ్యేలా వర్తక వ్యాపారాలకు చేరువయ్యేలా.. యువత నాయకులు కలిసి, మిషన్ రాయలసీమ కరపత్రాలను పంచడం జరిగింది. తెలుగు యువత రాష్ట్ర నాయకులు, ఆర్.పి. శ్రీనివాస్ , తిరుపతి పార్లమెంట్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, తిరుపతి తెలుగు యువత అధ్యక్షుడు కరణం సందీప్ తెలుగు యువత, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు జిల్లా పరిధిలో ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం

- వచ్చే ఎన్నికల్లో మహిళలంతా చంద్రబాబుకే ఓట్లు వేద్దాం
- 18వ డివిజన్లో మహాశక్తి పథకం ద్వారా ప్రచారం నిర్వహించిన తెలుగు మహిళలు
- టీడీపీ మహిళా విభాగం పార్లమెంట్ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి



విజయవాడ తూర్పు (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలిచి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆర్టీసీ బస్సులో జిల్లా పరిధిలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం పార్లమెంట్ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి అన్నారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదేశానుసారం శుక్రవారం 18వ డివిజన్ రాణిగారి తోట ప్రాంతంలో భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో చంద్రబాబు నాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలపై మహాశక్తి వాహనం ద్వారా తెలుగు మహిళా విభాగం సభ్యులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ.. మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశమని చెప్పారు. ఎన్నికలకు ముందుగా మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తానని హామీలు గుప్పించిన వైఎస్. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు సంక్షేమ పథకాలను అమలు చేయకపోగా ఉన్న సంక్షేమ పథకాలను కూడా చిన్నపాటి కారణాలను చూపించి రద్దు చేస్తున్నారని చెప్పారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతి ఇంటికి ఉచితంగా నీటి కుళాయిని ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. ప్రస్తుతం అమలు అవుతున్న డ్వాక్రా సంఘాలను రాష్ట్రంలో ప్రారంభించింది చంద్రబాబునాయుడు అని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళలంతా వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రి చేసుకుందామని అన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ప్రచురించిన కరపత్రాలను తెలుగు మహిళా విభాగం సభ్యులు ఇంటంటికి వెళ్ళి కరపత్రాలను అందచేసి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొలసాని నాగమణి, నాగం కుమారి, అంబడిపూడి దుర్గమ్మ, పగిడిపాటి మహాలక్ష్మి, వేముల దుర్గ, మరియమ్మ, రాణి, మార్త సూర్యకుమారి, షేక్. షకీలా, ఆరే మాధవి, సుగసాని రత్న శ్రీ, మొటపర్తి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అదృశ్యంపై సీఎం ఏం సమాధానం చెబుతారు?

- కేంద్రం ఇచ్చిన నివేదికను చూసి జగన్ రెడ్డి సిగ్గుపడాలి
- యార్లగడ్డ సుచిత్ర



విజయవాడ (చైతన్యరథం) : ఏపీలో 2019వ సంవత్సరం నుంచి 2023 వరకు వైసీపీ పాలనలో దాదాపు 30వేల మంది మహిళలు, బాలికలు అదృశ్యం కావడంపై సీఎం జగన్మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు? అని తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర నిలదీశారు. జగన్‌రెడ్డి తీసుకొచ్చిన వాలంటీర్ వ్యవస్థతో రాష్ట్రంలోని ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో బాధితులుగా మిగిలిపోతున్నారని అన్నారు. ఇబ్బందుల్లో ఉన్న మహిళలను, బాలికను టార్గెట్ చేసి ప్రలోభాలకు గురి చేసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని సుచిత్ర ఆరోపించారు. ఈ మేరకు విజయవాడలో మీడియాతో మాట్లాడిన సుచిత్ర.. మహిళల మిస్సింగ్‌పై ఇటీవల రాజ్య సభలో కేంద్ర హోంశాఖ ఇచ్చిన నివేదికపై అధికారపార్టీ ఎందుకు స్పందించడం లేదో చెప్పాలన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటినుండి రాష్ట్రంలోని ఆడబిడ్డల పరిస్థితి దినదిన గండంలా మారిందన్నారు. మహిళలపై సామూహిక అత్యాచారాలు, యాసిడ్ దాడులు, వాలంటీర్ల వేధింపు ఘటనలు జరుగుతున్న హోం మంత్రి గాని, మహిళా కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ గాని స్పందించకపోవడం మహిళా సమాజానికి సిగ్గుచేటు అన్నారు. మహిళల అదృశ్యాలపై వాసిరెడ్డి పద్మ సమాధానం బాధ్యత రాహిత్యంగా ఉందన్నారు. మహిళల అదృశ్యంపై కేంద్రం ఇచ్చిన నివేదికను చూసి జగన్ రెడ్డి సిగ్గుపడాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా తెలుగు మహిళలు వారి తరపున అండగా నిలబడి పోరాడుతామన్నారు.

## మిని మేనిఫెస్టో పథకాలతో మహిళలకు పెద్దపీట

- ప్రచారంలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేస్తున్న మహిళలు
- నియోజకవర్గ ఇంచార్జి శావల దేవదత్



తిరువూరు ( చైతన్యరథం): మహానాడులో ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని పథకాలకు మహిళలకు పెద్దపీట వేస్తూ మహాశక్తి పథకాన్ని నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్ ప్రారంభించారు. మహాశక్తి ,సూపర్ 6 పథకాలను ప్రజలలోకి బలంగా తీసుకువెళ్లాలని, తెలుగు మహిళా నాయకురాళ్లు, 5 వ రోజున పుట్రేల గ్రామ పంచాయతీ, మెయిన్ రోడ్ లో వున్న షాప్ లు, కుటుంబాలను కలిసి, కరపత్రాలు పంచి, పథకాలను వివరించటం జరిగినది. ఈ సందర్భంగా దేవదత్ మాట్లాడుతూ..పుట్రెల మారెమ్మ అమ్మవారికి పూజలు చేసిన అనంతరం, విసన్నపేట మండలం పుట్రెల గ్రామంలో మహాశక్తి పథకాలను, పుట్రెల గ్రామం మెయిన్ రోడ్‌లో వివరిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం వస్తే, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రతి ఇంటికి మహాశక్తి పథకాలను అందించి, ప్రతివారినీ లక్షాదికారిని చేస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మట్టా వేణు గోపాలరావు, క్లస్టర్ ఇన్చార్జ్ కవులూరి రాజా చంద్రమౌళి, యూనిట్ ఇన్చార్జి అశోక్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు దొడ్డా కృష్ణా రెడ్డి, సీనియర్ నాయకులు గణపతి రెడ్డి, నాదెళ్ల నాగమణి, బలమూరీ నాగ పద్మ, కొలికపోగు రామకోటమ్మ, బర్మావతు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



జగన్ నిర్లక్ష్యానికి గురై పెండింగ్‌లో ఉన్న వేదవతి ప్రాజెక్టును సందర్శించి వైసీపీ నాయకులకు సెల్ఫీ ఛాలెంజ్ విసిరిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు బిటి నాయుడు, ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ, మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ పాల కుర్తి తిక్కారెడ్డి. ఆదోని టీడీపీ నాయకులు ఉమాపతినాయుడు, గ్రామ రైతులు.

### జోగి రమేష్ లాంటి పిచ్చి కుక్కలను..

# రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి

- మంత్రి చిత్రపటాలను దగ్ధం చేసిన ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ నేతలు
- చంద్రబాబుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్



**విజయవాడ (చైతన్యరథం) :** జోగి రమేష్ లాంటి పిచ్చి కుక్కలను తరిమేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వ వేదికలపై రాజకీయ ప్రసంగాలు, బూతులు తిడుతూ జోగి రమేష్ వ్యవహరించిన తీరు అత్యంత జుగుప్సకరంగా ఉందని కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు మండిపడ్డారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుపై మంత్రి జోగి రమేష్ మాట్లాడిన మాటలు, అసందర్భ ప్రేలాపన, పొగరుబోతు వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు విజయవాడలో మంత్రి జోగి రమేష్ చిత్రపటాలను టీడీపీ నేతలతో కలిసి దగ్ధం చేశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ... చంద్రబాబుని ముసలి నక్కా.. అని జోగి రమేష్ అంటుంటే వెనుకున్న సీఎం జగన్ ప్రోత్సహిస్తున్నట్లుగా ముసి ముసిన వ్వులు నవ్వుకోవడం దుర్మార్గమన్నారు. జోగి రమేష్ మాట్లాడే మాటలు పిచ్చిప్రేలాపనలకు తగిన బుద్ధి చెబుతామని, పిచ్చి కుక్కలను మనమేం చేస్తాం తరిమి తరిమి కొడతాం... అలాగే జోగి రమేష్ ను అయనను ప్రోత్సహిస్తున్న సీఎం జగన్ ను రాష్ట్రం నుంచి తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బాబుపై చేసిన వ్యాఖ్యలకు మంత్రి జోగి రమేష్ వెంటనే క్షమా పణ చెప్పాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళ నకు పిలుపు నిస్తామని నారాయణరావు డిమాండ్ చేశారు.

**జోగి రమేష్ వ్యాఖ్యలను ఖండించిన పలువురు టీడీపీ నేతలు**

టీడీపీ అధినేత నారా చంద్రబాబుపై జోగి రమేష్ వ్యాఖ్యలను మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ ఖండించారు. కృష్ణాజిల్లాలో రెండు గజ్జికుక్కలు తిరుగుతున్నాయని, ఇప్పుడు వాటి స్థానంలో మూడో వ్యక్తి జోగి రమేష్ వచ్చి చేరాడని అన్నారు. తన పదవీ కాపాడుకోవడం కోసం జోగి రమేష్ ఇష్టమొచ్చినట్లు టీడీపీ అధినేతపై పిచ్చినట్లు మాట్లాడటం దుర్మార్గమన్నారు. జగన్‌రెడ్డి మెప్పు పొందదానికి జోగి రమేష్ తన నోటికి పనిచెప్పి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడని, ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న జగన్... రమేష్ వ్యాఖ్యాలకు నవ్వుకోవడం దుర్మార్గమని పెనమలూరు టీడీపీ ఇన్ ఛార్జ్ బోడే ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జోగి రమేష్ లాంటి పిచ్చి కుక్కలను తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. శంకుస్థాపన కార్యక్రమాల్లో ఒంగి కొబ్బరికాయ కొట్టలేని జగన్ రెడ్డి... ముసలి వాడా? నాలుగు గంటలపాటు నిలబడి ప్రసంగించి రోజుకు 18 గంటల పాటు కష్టపడి పనిచేసే చంద్రబాబు ముసిలివాడో వైసీపీ నేతలు తెలుసుకుంటే మంచిదని పెడన నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెడనలో మంత్రి జోగి అండదండలతో వైసీపీ నాయకులు ఇసుక మాఫియాతో రెచ్చిపోతున్నారని, జూదాలు, గంజాయికి పెడనను అడ్డాగా మార్చేశారని అన్నారు. జోగి లాంటి పిచ్చి కుక్కలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఓ హిట్లర్, ఓ ముస్సోలిని కాకలు తీరిన నియంతలే కాలగర్భంలో కలిసిపోయారని, పదవి చూసుకోని ఎగిరెగిరి పడుతున్న వైసీపీ నాయకులు... కూడా రాబోయే రోజుల్లో కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని పామర్రు నియోజకవర్గ టీడీపీ నేత వర్ల కుమార్ రాజా అన్నారు. రాష్ట్రాన్ని నియంతలా పరిపాలిస్తున్న జగన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, పశ్చిమ నియోజకవర్గ నాయకులు ఎం.కె.బేగ్, ఎన్టీఆర్ / కృష్ణా జిల్లా బీసీ గౌడ సాధికారిక కన్వీనర్లు పామర్తి కిశోర్‌బాబు, శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్, బీసీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# ధ్వంసం తప్ప అభివృద్ధి చేతకాదా?

- ఎమ్మెల్యే ఇసుక మాఫియాతో పూర్తిగా ధ్వంసమైన ఆర్ అండ్ బి రోడ్లు
- తోట్లవల్లూరు రోడ్డు గుంతలపై వర్ల కుమార్ రాజా వినూత్న నిరసన

పామర్రు (చైతన్యరథం): తోట్లవల్లూరు మండలంలో ఇసుక క్వారీల నుండి 1000 కోట్లు ఇసుక దోపిడీ చేసిన వైసీపీ ప్రభుత్వం, తోట్లవల్లూరు మండలంలో ప్రధానమైన తోట్లవల్లూరు ఆర్ అండ్ బి రోడ్డు మొదలు పెట్టి పూర్తి చేయలేకపోవటం ఈ ప్రభుత్వ దివాలా కోరుతనానికి, స్థానిక శాసనసభ్యుడు కైలే అనిల్ కుమార్ అసమర్థతకు నిదర్శనమని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా ఎద్దేవా చేశారు. శుక్రవారం తోట్లవల్లూరు మండలం తోట్లవల్లూరు ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా ధ్వంసమై గోతులతో అకాల వర్షాల వలన ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే, గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, రోడ్డుపై ఉన్న గోతులలో చేపలు పడుతూ... ఈత కొట్టి విన్నూత రీతిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ... పామర్రు శాసన సభ్యుడు కైలే అనిల్ కుమార్ తోట్లవల్లూరు మండలంలో ఇసుకను విచ్చలవిడిగా దోచుకుంటూ కోట్లాది రూపాయలు సంపాదించారని, మండలంలో ఇసుకపై వెయ్యి కోట్లు ఆదాయం పొందని ప్రభుత్వం... కనీసం తోట్లవల్లూరు మండలంలోని ప్రధానమైన ఆర్ అండ్ బి రోడ్లను కూడా వేయలేక పోవడం దుర్మార్గమన్నారు. టీడీపీ హయాం లో ట్రాక్టర్ల ద్వారా ముఠా కార్మికులతో లోడింగ్ చేయించి, ఉచిత ఇసుక విధానాన్ని తీసుకురావడం జరిగిందని, ఈ వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రోక్లిన్‌తో పెద్ద టిప్పర్లకు లోడింగ్ చేయడం వలన, కార్మికుల పొట్ట కొట్టి చిన్న, సన్నకారు రైతుల నోట్లో మట్టి కొట్టారని మండి పడ్డారు. ఈ పాపం వైసిపి ప్రభుత్వనిది కాదా? రాబోయే రోజుల్లో కైలే అనిల్ కుమార్ ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని అన్నారు. స్థానిక శాసనసభ్యుడు కైలే అనిల్ కుమార్ కి చిత్తశుద్ధి ఉంటే అసంపూర్తిగా ఉన్న తోట్లవల్లూరు నుండి ఉయ్యూరు వెళ్లే అర్ అండ్ బి రోడ్డు తక్షణమే పూర్తి చేయాలని, అదేవిధంగా వల్లూరు పాలెం నుండి కంకిపాడు, యాకుమూరు నుండి ఐలూరు వరకు గల ఆర్ అండ్ బి రోడ్లను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మండల తెలుగు రైతు అధ్యక్షులు నక్కలపూడి మురళి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరిపర్తి గోపయ్య వల్లూరు రాంబాబు తెలుగుదేశం నాయకులు బొడ్డు సుగుణాకర్ రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహాశక్తి ప్రచార రథాన్ని ప్రారంభించిన భూపేష్‌రెడ్డి

- భవిష్యత్తు గ్యారెంటీలోని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకే ..



జమ్మలమడుగు (చైతన్యరథం): పొన్న తోట గ్రామపంచాయతీలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి జండా ఊపి మహిళా శక్తిని ప్రచార వాహనాన్ని ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా మన చంద్రబాబు నాయుడు మహిళల కోసం ప్రకటించిన ఈ పథకాలను ప్రజలకు తెలియచేస్తూ పొన్నతోట గ్రామంలో ప్రచారం ప్రారంభించడం జరిగింది. కాబట్టి ఈ పథకాలను ప్రజలకు తీసుకోవాలనే ఆలోచనతో ఈ ప్రచారథాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంభాపురం రమణారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి పొన్నతోట శ్రీనివాసులు, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి తుమ్మలూరు మల్లికార్జున.. గ్రామ ప్రజలు పాల్గొనడడం జరిగింది.

విజయవాడ-హైదరాబాద్ హైవే పై

# 26 గంటల తరువాత రాకపోకల పునరుద్ధరణ



అమరావతి (చైతన్యరథం): హైదరాబాద్ - విజయవాడ నగరాలను కలిపే జాతీయ రహదారి 65 పై 26 గంటల తరువాత రాకపోకలు పునరుద్ధరించారు. ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ మండలం ఐతవరం వద్ద మున్నేరు వాగు ఉధృతి కారణంగా గురువారం సాయంత్రం నాలుగు గంటల నుండి ఈ మార్గంలో వాహనాలను నిలిపివేశారు. మున్నేరు ఉధృతి తగ్గటంతో శుక్రవారం సాయంత్రం అరు గంటల నుండి వాహనాలను అనుమతిస్తున్నారు. పోలీసులు దగ్గరనుండి ఒక్కో వాహనాన్ని పంపిస్తున్నారు. గురువారం నుండి ఈ రెండు ప్రధాన నగరాల మధ్య వాహనాల రాకపోకలను గుంటూరు, సత్తెనపల్లి, దాచేపల్లి, మిర్యాలగూడ, నార్కట్‌పల్లి మీదుగా మళ్లించారు. మరో పక్క భద్రాచలం వద్ద గోదావరి అంతకంతకు పెరుగుతూ ఉగ్రరూపం దాలుస్తోంది. శుక్రవారం రాత్రి 8 గంటలకు గోదావరి నీటిమట్టం 52.1 అడుగులకు చేరింది. 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. కాగా ఇక్కడ గోదావరి 56- 58 అడుగులకు చేరే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ముంపునకు గురయ్యే అవకాశమున్న ప్రాంతాల్లో ప్రజల తరలింపునకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దుల్లో భారీ వర్షాలతో శబరి, సీలేరు నదులు పొంగి ప్రవహిస్తుండటంతో రహదారులు చాలా వరకు తెగిపోయాయి. వర్షాలకు విజయనగరం జిల్లా తడిచి ముద్దయింది. ఎటు చూసినా నీరే కనిపిస్తోంది. రహదారులు, పంటపొలాలు, చెరువులు ఒకేలా మారిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో అధికంగా నీరు నిలిచిపోయింది. బొబ్బిలి, ఎస్.కోట, రాజాం, గజపతినగరం, నెల్లిమర్ల, చీపురుపల్లి, విజయనగరంలోని జగనన్నకాలనీల్లో అధికంగా నీరు చేరింది. రహదారులు చిత్తడిపోయాయి. అల్లూరి మన్యం జిల్లా ఏజెన్సీలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలను గోదావరి వరద భయం వెంటాడుతోంది. తెలంగాణలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు కావడంతో గోదావరి, వాగులు, ఉపనదులు పొంగి పొర్లుతున్నాయి. తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్ట్ శ్రీరామ్‌సాగర్ పూర్తిస్థాయిలో నిండడంతో దాదాపు రెండు లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ప్రజలు గోదావరి వరద భయంతో బిక్కుబిక్కుమంటున్నారు.

### తెలంగాణలో వరద బీభత్సానికి 17 మంది మృతి

తెలంగాణలో భారీ వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ వర్షాలతో ఎంతోమంది నిరాశ్రయులవ్వగా.. మరెంతో మంది పునరావస కేంద్రాల నుంచి ఇంటికెళ్లలేని పరిస్థితి. ఈ వర్షాలు, వరదలతో ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో మొత్తం 17 మంది మృతిచెందారు. మరో 9 మంది గల్లంతు అయ్యారు. కనిపించకుండా పోయిన వారికోసం ఎన్డీఆర్ఎఫ్ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. వీరి కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. కాగా.. ములుగు జిల్లాలో 8 మంది వరదల్లో కొట్టుకుపోయి మృతి చెందారు. హన్మకొండలో ముగ్గురు, ఉమ్మడి ఖమ్మంలో ముగ్గురు, మహబూబాబాద్ జిల్లాలో ఇద్దరు, భూపాలపల్లిలో ఒకరు చనిపోయారని అధికారులు వెల్లడించారు. కాగా.. ములుగు జిల్లా మల్యాలలో వరదలో గల్లంతైన వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులను అజ్జు, షరీఫ్, మైబూబ్ ఖాన్, సమ్మక్క, మాజీద్, కరీమ్, రశీద్, బీబీ అధికారులు గుర్తించారు. కాగా.. కొండాయి గ్రామంలో జంపన్న వాగు ఉగ్రరూపం దాల్చడంతో.. గ్రామం మునిగిపోయింది. 8మంది వరద నీటిలో చిక్కుకుని గల్లంతయ్యారు. మిస్సయిన వారి కోసం గాలించిన సహాయక బృందాలును మృతదేహాలను గుర్తించాయి. మరోవైపు.. విద్యుత్ శాఖకు రూ. 7 కోట్ల వరకూ నష్టం వాటిల్లిందని తెలియవచ్చింది.



భద్రాచలం వద్ద ప్రమాదకరంగా గోదావరి

## కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను ఆ రాష్ట్ర హైకోర్టు నోటీసులు



బెంగళూరు: ఎన్నికల్లో తప్పుడు విధానాలను అనుసరించారనే ఆరోపణలకు సంబంధించిన పిటీషన్‌పై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఆ రాష్ట్ర హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 1వ తేదీలోగా నోటీసుకు సమాధానం ఇవ్వాలని జస్టిస్ సునీల్‌దత్ యాదవ్ ఆదేశిస్తూ, విచారణను వాయిదా వేశారు. వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సిద్ధరామయ్యను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ అదే నియోజకవర్గానికి చెందిన కేఎం శంకర అనే వ్యక్తి పిటీషన్ వేశారు. సిద్ధరామయ్య ఎన్నికల సమయంలో అవినీతి విధానాలకు పాల్పడ్డారంటూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఓటర్లకు ఐదు గ్యారెంటీలు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. ఇది అవినీతి విధానాల కిందకు వస్తుందని, ఇది లంచమివ్వడంతో సమానమని, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123(2)ను ఉల్లంఘించడమవుతుందని పిటిషనర్ వాదించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు గత మేలో జరుగగా, కాంగ్రెస్ మెజారిటీ సీట్లు దక్కించుకుని అధికార బీజేపీని గద్దెదించింది. వరుణ నియోజకవర్గం నుంచి సిద్ధరామయ్య గెలిచారు.

## చాలించండి నాటక ప్రదర్శనలు..

టీఎంసీ ఎంపీపై రాజ్యసభ ఛైర్మన్ ఆగ్రహం..

న్యూఢిల్లీ : రాజ్యసభలో శుక్రవారం టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ మధ్య వాడీవేడి సంభాషణ జరిగింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మణిపూర్ హింసపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష పార్టీలు ఉభయ సభలను స్తంభింపజేస్తున్నాయి. కాంగ్రెస్, టీఎంసీ, ఆప్ తదితర పార్టీల ఎంపీలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ ఘర్షణలపై స్పందించాలని డిమాండ్ చేస్తున్నాయి. శుక్రవారం కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ మధ్య వాడీవేడి సంభాషణ జరిగింది. చివరికి సభ సోమవారానికి వాయిదా పడింది. రాజ్యసభలో అన్ని కార్యకలాపాలను వాయిదా వేసి, తాము లేవనెత్తిన అంశంపై చర్చించాలని కాంగ్రెస్, వామపక్షాలు, టీఎంసీ, ఎస్పీ, ఆప్, ఎన్‌సీపీ, డీఎంకే పార్టీలకు చెందిన 47 మంది ఎంపీలు శుక్రవారం ఉదయం రూల్ 267 ప్రకారం నోటీసులు ఇచ్చారు. నోటీసులిచ్చిన



ఎంపీల పేర్లను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ చదివారు. సభ్యులు లేవనెత్తిన అంశంపై చర్చించేందుకు అంగీకారం తెలిపానని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా స్వల్ప కాలిక చర్చలో పాల్గొనాలని కోరారు. ప్రజలకు స్ఫూర్తిదాయకంగా సభ్యులు ప్రవర్తించాలని కోరారు. ఈ సందర్భంగా టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ పదేపదే నినాదాలు చేస్తుండటంతో రాజ్యసభ ఛైర్మన్ తీవ్రంగా స్పందించారు. చాలించండి మీ నాటక ప్రదర్శనలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఒకే విధమైన పరిస్థితి కొనసాగడం వల్ల సభ్యులకు దక్కవలసిన గౌరవం లభించదన్నారు. తాను అనేక విధాలుగా సమాచారాన్ని సేకరించానని, ఈ సమాచారం చాలా బాధాకరంగా ఉందని చెప్పారు.

## ఆగస్టు 24, 25 తేదీల్లో ముంబైలో ఇండియా కూటమి మూడో సమావేశం

న్యూఢిల్లీ: విపక్షాల కూటమి ఇండియా (ఐఎన్‌డీఐఏ) తదుపరి సమావేశం ముంబైలో ఆగస్టు 24, 25 తేదీల్లో రెండ్రోజుల పాటు జరుగనుంది. గత రెండు నెలల్లో కూటమి సమావేశమవుతుండటం ఇది మూడోసారి. తొలి సమావేశం పాట్నాలో జరుగగా, రెండో సమావేశం బెంగళూరులో జరిగింది. జూలై 18న జరిగిన బెంగళూరు సమావేశంలోనే కూటమి పేరును ఖరారు చేశారు. 26 విపక్ష పార్టీలు బెంగళూరు సమావేశానికి హాజరయ్యాయి. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ హాజరుకావడం ఈ సమావేశాల్లో హైలైట్‌గా నిలిచింది. జూన్ 23న పాట్నాలో నితీష్ కుమార్ ఆతిథ్యం ఇచ్చిన విపక్షాల సమావేశానికి 15 పార్టీలు హాజరయ్యాయి.

ముంబైలో జరుగనున్న ఇండియా కూటమి సమావేశానికి శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ థాకరే, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ శరద్ పవార్ ఆతిథ్యం ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో కో-ఆర్డినేషన్ కమిటీ, జాయింట్ సెక్రటేరియట్, ఇతర ప్యానల్స్‌ను ఖరారు చేసే అవకాశం ఉంది. కనీస ఉమ్మడి కార్యక్రమంపై కసరత్తు చేయడం, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొనేందుకు సంయుక్త ఆందోళనా కార్యక్రమాలను ఖరారు చేయడం వంటివి సమావేశాల ప్రధాన ఎజెండాగా ఉన్నాయి.

### 11 మంది సభ్యులతో సమన్వయ కమిటీ..

కాగా, ముంబై సమావేశంలో 11మంది సభ్యులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. ప్రచార నిర్వహణ, సంయుక్తంగా ర్యాలీలు నిర్వహించడం వంటి కార్యక్రమాల కోసం సెంట్రల్ సెక్రటేరియట్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. సమన్వయ కమిటీల్లో అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం ఉంటుందన్నారు. అలాగే కూటమి అధ్యక్షుడు, కన్వీనర్‌ను కూడా ముంబై సమావేశంలో ఎంచుకుంటారు.

## యూసీసీపై 75 లక్షలకు పైగా స్పందనలు

- గడువు పొడిగించేది లేదన్న లా కమిషన్




న్యూఢిల్లీ: ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)పై ప్రజలు, వివిధ వర్గాల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఏర్పాటైన 22వ లా కమిషన్‌కు ఇంతవరకూ 75 లక్షలకు పైగా స్పందనలు అందాయి. ఈ విషయాన్ని లా కమిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసింది. యూసీసీపై అభిప్రాయాలను తెలియజేసేందుకు ఇచ్చిన గడువు ఈ నెల 27వ తేదీతో ముగిసిందని, ఇక పొడిగించేది లేదని పేర్కొంది. తమకు అందిన 75 లక్షల స్పందనలలో 2 లక్షలకు పైగా అభిప్రాయాలను ప్రధాన మంత్రికి ఫార్వార్డ్ చేసినట్టు చెప్పింది. యూసీసీపై వచ్చిన స్పందనల సంకలనం చేసి, విశ్లేషించే పని ప్రారంభించామని తెలిపింది. ఫీడ్ బ్యాక్ ఆధారంగా విశ్లేషణ ఉంటుందని లా కమిషన్ తెలిపింది. ఎంపిక చేసిన పార్టీలతో ముఖాముఖీ చర్చలను జరుపుతామని తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవలి కాలంలో యూసీసీ అంశాన్ని పదేపదే ప్రస్తావిస్తున్నారు. ఒకే దేశంలో రెండు చట్టాలు ఉంటే పురోగతి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఏకరీతి చట్టం అవసరాన్ని అయన నొక్కిచెప్పారు. ఈ నేపథ్యంలో యూసీసీపై దేశవ్యాప్త చర్చ మొదలైంది. ప్రజల వ్యక్తిగత వ్యవహారాలైన పెళ్లి, విడాకులు, ఆస్తి పంపకాలు, దత్తత వంటి అంశాల్లో మతానికి సంబంధం లేకుండా ఒకే విధమైన చట్టాన్ని తీసుకువచ్చేందుకే యూసీసీని నిర్దేశించారు. ఇండియాలో మతం ఆధారంగా వ్యక్తిగత చట్టాలు ఉన్నందున వాటి స్థానే ఒకే చట్టాన్ని తీసుకురావడం యూసీసీ ఉద్దేశం. ఉమ్మడి పౌర స్మృతి కోసం ప్రభుత్వం ప్రయత్నించాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 44లో ఉన్నందున ఈ దిశగా కేంద్రం పావులు కదుపుతోంది. గతంలోనూ కేంద్రంలోని ప్రభుత్వాలు ఉమ్మడి పౌరస్మృతిపై చర్చలు జరిపినా, అది కార్యరూపం దాల్చలేదు. భిన్న మతాలు, విభిన్న ఆచార, సాంప్రదాయాలు, భిన్నత్వాలకు నెలవైన భారతదేశంలో యూసీసీని అమలు చేయడం కష్టమనే అభిప్రాయలు ఉన్నాయి. అయితే ఉమ్మడి పౌర స్మృతితో అందరికీ సమాన హక్కులు లభిస్తాయని, లింగ సమానత్వం ఏర్పడుతుందని కేంద్రం వాదనగా ఉంది. 2019 బీజేపీ ఎన్నికల ఎజెండాలోనూ ఉమ్మడి పౌరస్మృతి అంశం ఉంది.

## సిరియాలో పేలుళ్లు

**-10 మంది మృతి**



**దమాస్కస్:** సిరియా రాజధాని దమాస్కస్ బాంబు పేలుడుతో దద్దరిల్లింది. షియాల పుణ్యక్షేత్రమైన సయీదా జైనాబ్ సమాధి సమీపంలో జరిగిన ఈ పేలుళ్లలో కనీసం 10 మంది మృతి చెందగా అనేకమంది గాయపడ్డారు. పేలుడు ధాటికి సమీపంలోని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. గురువారం సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో భారీ పేలుడు శబ్దం వినిపించినట్టు ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. పేలుడు సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించాయి. సహాయక కార్యక్రమాలు చేపట్టాయి. పేలుడులో ఎంతమంది మరణించారన్న దానిపై కచ్చిత సమాచారం లేదు. ప్రార్థనా మందిరం వద్ద పేలుడు జరగడం ఈ వారంలో ఇది రెండోసారి. తాజా పేలుడుకు ఇప్పటి వరకు ఏ సంస్థా బాధ్యత ప్రకటించలేదు. అంతకుముందు జరిగిన దాడి మాత్రం తమ పనేనని ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. 2017లో జరిగిన పేలుడులో 40 మంది ప్రాణాలు కోల్పోయారు.

## క్రిప్టో కుబేరుడు ఫెర్నాండో దారుణ హత్య

**సూట్ కేసులో ముక్కలుముక్కలుగా శరీర భాగాలు**

**అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్ లో దారుణం**



**బ్యూనస్ ఎయిర్స్:** అర్జెంటీనాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. క్రిప్టో కరెన్సీ నిపుణుడు, కుబేరుడు ఫెర్నాండో పెరెజ్ అల్గాబా దారుణ హత్యకు గురయ్యారు. వారం రోజులుగా ఆయన కనిపించకుం డా పోయారు. చివరకు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్ లోని ఒక కాలువ పక్కన విగత జీవిగా కనిపించాడు. ముక్కలుముక్కలుగా నరికేసిన ఆయన శరీర భాగాలను ఒక సూట్ కేసులో గుర్తించారు. కొంత మంది పిల్లలు ఆడుకుంటుండగా వారికి ఎరుపు రంగు సూట్ కేస్ కనిపించింది. ఈ విషయాన్ని వారు వారి తల్లిదండ్రులకు తెలపగా, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సూట్ కేస్ ను తెలిచి చూడగా అందులో మనిషి కాళ్లు, చేయి, కొన్ని భాగాలు కనిపిం చాయి. మరో చేయిని కాలువ సమీపంలో పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత తల, ఇతర భాగాలను కూడా గుర్తించారు. వాటి మీద ఉన్న టాటూలు, వేలి ముద్రలు, ఇతర గుర్తుల ఆధారంగా మృతుడిని ఫెర్నాండోగా గుర్తించారు. శరీర భాగాలను అటాప్సీకి పంపించగా కీలక విషయాలు వెలుగు చూశాయి. హత్యలు చేయటంలో ఆరి తేరిన హంతకుడు ఆయన శరీరాన్ని ముక్కలు చేశాడని తేలింది. అంతేకాదు ఆయన శరీరాన్ని ముక్కలుగా నరికే ముందు మూడు సార్లు ఆయనను తుపాకీతో కాల్చారు.

## 'బ్రిక్స్' విస్తరణకు చైనా యత్నాలు

**అడ్డుకుంటున్న భారత్, బ్రెజిల్**

**జోహన్నెస్‌బర్గ్:** భారత్, రష్యా, బ్రెజిల్, చైనా, దక్షిణాఫ్రికా సభ్యదేశాలుగా ఉన్న బ్రిక్స్ కూటమి విస్తరణకు చైనా చేస్తున్న ప్రయత్నాలను ఇతర సభ్య దేశాలైన భారత్, బ్రెజిల్ అడ్డుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇందులో చైనా రెండు లక్ష్యాలతో వ్యూహరచన చేస్తోంది. ఒకటి తన రాజకీయ పలుకుబడిని పెంచుకోవడం. రెండోది అమెరికా కు పోటీగా బలమైన శక్తిగా ఎదగటం. ఆగస్టు 22-24 తేదీల్లో దక్షిణాఫ్రికా రాజధాని జోహన్నెస్‌బర్గ్‌లో జరిగే శిఖరాగ్ర సమావేశానికి ముందు జరిగిన పలు సన్నాహక సమావేశాల్లో సంస్థ విస్తరణపై చైనా చేసిన పలు ప్రయత్నాలను భారత్, బ్రెజిల్ అడ్డుకున్నాయి. ఇండోనేషియా, సౌదీ అరేబియాలను సభ్యులుగా చేర్చుకోవాలని చైనా బలంగా వాదిస్తోంది. సమర్థవంతంగా విస్తరించడం గురించి చర్చించడానికి సంబంధించిన సన్నాహక చర్చలలో దేశాలు అభ్యంతరాలు లేవనెత్తాయి. ఆ సమావేశాల్లో విస్తరణ కోసం చైనా పదేపదే లాబీయింగ్ చేసిందని, చర్చలు ప్రైవేట్‌గా ఉన్నాయని గుర్తించవద్దని కోరిన అధికారులు చెప్పారు. డజన్ల కొద్దీ ఇతర దేశాలు కూడా కూటమిలో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నాయి. అయితే ఈ




కూటమి మరింత విస్తరిస్తే తమ ప్రాబల్యం దెబ్బ తింటుందని యూరోపియన్ యూనియన్, అమెరికా భావిస్తున్నాయి. ఈ బృందం వాషింగ్టన్, యూరోపియన్ యూనియన్‌కు కౌంటర్ వెయిట్‌గా మారేందుకు పాశ్చాత్య ఆందోళనలకు ఆజ్యం పోసింది. పరిశీలకుల హోదాతో అదనపు దేశాలను తీసుకువచ్చే అంశంపై భారత్,బ్రెజిల్ సుముఖంగా ఉన్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

## ఈ ఏడాది చివరికి నాసా డిజిటల్ సేవలు ప్రారంభం

**నాసా:** అంతరిక్ష ప్రయోగ సంస్థ నాసా (NASA) ఈ ఏడాది చివర్లో తన డిజిటల్ సేవలను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. సరికొత్త వెబ్‌సైట్ బీటా వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకురావడం, అధికారిక మొబైల్ యాప్‌ను అప్‌డేట్ చేయడంతోపాటు... నాసా+ ఆన్‌డిమాండ్ స్ట్రీమింగ్ సర్వీసులను జోడించడం వంటివి ఇందులో ఉంటాయి అని సంస్థ తెలిపింది. సరికొత్త కంటెంట్ అందుబాటులోకి వస్తుందని ఆ సంస్థ పేర్కొంది. https://beta.nasa.gov/ అడ్రస్‌తో ఓ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వీక్షకుల అనుభూతిని మెరుగుపర్చేందుకు సాంకేతికత పరంగా మా వెబ్‌సైట్‌ను మరింత మెరుగుపర్చాం" అని ఆ సంస్థ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ జెఫ్ సీటన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో వెబ్‌సైట్‌ను మరింత మెరుగుపరుస్తామని పేర్కొంది. ఈ ఏడాది చివర్లో నాసా+ పేరిట వాణిజ్య ప్రకటనలు లేని, ఉచిత స్ట్రీమింగ్ సర్వీసును ప్రారంభించనున్నట్లు తెలిపింది.




## చేయని నేరానికి 17 ఏళ్ల జైలు శిక్ష

**లండన్:** ప్రపంచవ్యాప్తంగా ఎందరో నిర్దోషులు తాము చేయని నేరానికి జైళ్లల్లో మగ్గుతున్నారు. విచారణల్లో జరిగే తప్పుల వల్ల.. అసలైన దోషులకు పడాల్సిన శిక్ష, నిర్దోషులకు పడుతోంది. బ్రిటన్‌కు చెందిన ఓ వ్యక్తి కూడా తాను చేయని అత్యాచార నేరానికి 17ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించాడు. మొదటి నుంచి తాను తప్పు చేయలేదని ఎంత మొత్తుకున్నా, పాపం అతని గోడు ఎవ్వరూ వినలేదు. చివరికి 17 సంవత్సరాల తర్వాత ఈ కేసులో దొరికిన ఓ సాక్ష్యం అధారంగా.. అసలు నేరస్తుడు అతడు కాదని గుర్తించి, అతడ్ని జైలు నుంచి విడుదల చేశారు. ఆ వివరాల్లోకి వెళ్తే.. 2004లో సాల్‌ఫోర్డ్‌లో ఒక మహిళపై జరిగిన అత్యాచారం కేసులో మాల్కిన్సన్‌ను అరెస్ట్ చేశారు. నిజానికి.. అతనికి ఈ కేసుతో ఏమాత్రం సంబంధం లేదు. అతడు నిర్దోషి. ఎక్కడ తప్పు జరిగిందో తెలీదు కానీ, అతడు ఈ కేసులో అరెస్ట్ అయ్యాడు. మొదటి నుంచి తాను నిర్దోషి అని మొత్తుకుం టున్నా.. ఎవ్వరూ అతని మాట పట్టించు కోలేదు. అయితే.. జనవరి నెలలో ఈ కేసులో ఒక కొత్త సాక్ష్యం లభ్యమైంది. దీంతో.. మాల్కిన్సన్ అసలైన నిందితుడు కాదని, మరొకరు అయ్యే అవకాశం ఉందని తేలింది. ఈ నేపథ్యంలోనే కోర్టు అతనిని నిర్దోషిగా ఖరారు చేస్తూ తీర్పునిచ్చింది. ఈ తీర్పు అనంతరం మాల్కిన్సన్ మాట్లాడుతూ.. ఎట్టకేలకు రెండు దశాబ్దాల తర్వాత నేను నిర్దోషినన్న మాటని వాళ్లు ఒప్పుకున్నారు. ఇందుకు 20 సంవత్సరాల సమయం పట్టిందని అవేదన వ్యక్తం చేశాడు. ఇన్నాళ్లూ తనని ప్రభుత్వం కిడ్నాప్ చేసినట్లుగా అనిపించిందని, తనని కిడ్నాపర్లు విడిచిపెట్టడానికి 20ఏళ్ల సమయం తీసుకున్నారన్నాడు. మీరు నిర్దోషి అయినప్పటికీ, జ్యూరీ మిమ్మల్ని దోషిగా గుర్తించినంత మాత్రాన వాస్తవం మారదని హితవు పలికాడు. మీరు తప్పు చేయకపోయినా.. ఒక తప్పుడు ఊహా ప్రపంచంలో జీవిస్తున్న ప్రజలు



మాత్రం మిమ్మల్ని దోషిగానే చూస్తారని వ్యాఖ్యానించాడు. తాను నిర్దోషిగా తేలినా.. తనకు క్షమాపణ గానీ, వివరణ గానీ ఇవ్వలేదని.. నిరాశ్రయుడినైనా తాను తిరిగి కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నిస్తానని చెప్పుకొచ్చాడు.

## భారత్‌కు డ్రోన్ల ద్వారా డ్రగ్స్ స్మగ్లింగ్..

**- అంగీకరించిన పాక్ ప్రధాని సలహాదారు -**

**ఇస్లామాబాద్:** డ్రోన్లు ఉపయోగించి నిషేధిత డ్రగ్స్‌ను సరిహద్దుల గుండా భారత్‌కు తరలించినట్లు పాకిస్థాన్ అంగీకరించింది. పాక్ సీనియర్ జర్నలిస్ట్ హమీద్ మీర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ రక్షణ సలహాదారు మాలిక్ మహమ్మద్ ఖాన్ ఈ గుట్టును బట్టబయలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను సదరు జర్నలిస్ట్ ట్విట్టర్ ఖాతాలో షేర్ చేశారు. ఆ వీడియోలో సరిహద్దుల గుండా ఎక్కువగా హెరాయిన్‌ను అక్రమంగా స్మగ్లింగ్ చేయడానికి డ్రోన్‌లను ఉపయోగిస్తున్నట్లు మాలిక్ ఖాన్ అంగీకరించారు. 'ఎల్‌ఓసీ సమీపంలోని కసూర్ రేంజర్స్ ప్రాంతం. సరిహద్దు నిబంధనల కారణంగా చాలా



సున్నితమైంది. అక్కడ డ్రోన్ల ద్వారా స్మగ్లింగ్ జరుగుతోంది. ఇటీవలే రెండు డ్రోన్లకు ఒక్కో దానికి 10 కిలోల హెరాయిన్‌ను కట్టి విసిరేసిన రెండు ఘటనలు జరిగాయి. ఏజెన్సీలు దానిపై దర్యాప్తు చేస్తున్నాయి' అని మాలిక్ చెప్పుకొచ్చారు.

పిడుగుపాటుతో

## కోమాలోకి వెళ్లి కోలుకున్న తెలుగు విద్యార్థిని

**- ఈ నెల మొదటివారంలో అమెరికాలో ప్రమాదం**

**హూస్టన్:** అమెరికాలో ఇటీవల పిడుగు పాటుకు గురి తీవ్రంగా గాయపడిన తెలుగమ్మాయి కోదూరు సుశ్రూణ్య ప్రమాదం నుండి బయట పడింది. కోమాలోకి వెళ్లి 25 ఏళ్ల సుశ్రూణ్య యూనివర్సిటీ ఆఫ్ హూస్టన్ లో ఐటీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ చదువుతోంది. ఆమె తల్లిదండ్రులు హైదరాబాదులో ఉంటున్నారు. ఈ నెల మొదటి వారంలో సుశ్రూణ్య హూస్టన్‌లోని ఓ పార్కు వద్ద పిడుగుపాటుకు గురై పక్కనే ఉన్న నీటి కుంటలో పడిపోయింది. ఆమెను స్నేహితులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి సుశ్రూణ్య కోమాలోనే ఉంది. నీటిలో పడిపోయిన సమయంలో గుండె పనితీరు 20 నిమిషాల పాటు అస్తవ్యస్తం కావడంతో మెదడు స్తంభించిపోయింది. ఆసుపత్రికి తీసుకువచ్చే సమయానికి అమె దాదాపుగా అచేతనంగా ఉంది. దాంతో, ఆమె ఆరోగ్య



పరిస్థితిపై తీవ్ర ఆందోళన నెలకొంది. తాజాగా, గురువారం ఆమె కోమా నుంచి బయటికి రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సుశ్రూణ్యకు ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. వెంటిలేటర్‌ను కూడా తొలగించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కాగా, హైదరాబాదులో ఉన్న సుశ్రూణ్య తల్లిదండ్రులకు వీసాలు మంజూరు కావడంతో వారు త్వరలో అమెరికా చేరుకోనున్నారు.


బీసీ ద్రోహి జగన్ రెడ్డి...
బీసీలకు అండగా
నిలిచింది టిడిపి...
జయహో బి.సి
దేశంలో సగం - తెలుగు దేశంతో మనం
చేతి వృత్తులు
చేసుకునే
బీసీల ఆదరణ
పరికరాలు
తుప్పు పట్టించడం
బీసీల సంక్షేమమా?
#TDPJayahoBC